విశాలాంధ్ర
కృష్ణా జిల్లా

రంజాన్ వేళలు
ఇఫ్తార్ : శనివారం సా॥ 6-20
సహారీ : ఆదివారం ఉ॥ 04-54

'చిరుధాన్యాలపై అవగాహన'

విశాలాంధ్ర-కూచిపూడి : గ్రామ సీమలలో లభించే అత్యంత పోషకాలు కలిగిన చిరుధాన్యాలతో రక్తహీనతను తొలగించుకోవచ్చునని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ బి నవీన్ కుమార్ (సబ్జెక్ట్ మేటర్ స్పెషలిస్ట్) పేర్కొన్నారు. మొవ్వ మండలంలోని కాజ-1 రైతు భరోసా కేంద్రంలో జరిగిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని వాటి వలన ఆరోగ్యపరంగా కలిగే లాభాలను, చిరుధాన్యాల ప్రాముఖ్యతను గూర్చి ప్రసంగించారు. అలాగే మరొక శాస్త్రవేత్త డాక్టర్ జి.కృష్ణవేణి(గృహ శాస్త్ర విభాగం) ప్రసంగిస్తూ చిరుధాన్యాలతో తయారు చేసుకునే ఆహార పదార్థాలపై అవగాహన కల్పించారు. ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల విద్యార్థులు నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాజ ఉపసర్పంచ్ మంద శ్రీనివాసరెడ్డి, కోపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు జోగి రామచంద్రరావు, రైతు భరోసా కేంద్రం చైర్మన్.పేకేటి సీతారామిరెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి సభ్యుడు మంద రవి రెడ్డి, రైతు సంఘ నాయకుడు వడ్డీ వెంకటేశ్వరరావు, పద్దరాయుడు తోట ఎంపీటీసీ మురారి సత్యనారాయణ, సచివాలయ వీఏఏ హుస్సేన్, పలు రైతులు పాల్గొన్నారు.

గ్రామ సమస్యలపై దృష్టి సారించాలి : ఆర్డీఓ కిషోర్

విశాలాంధ్ర-బంటుమిల్లి : గ్రామాలలో ఉన్న సమస్యలపై అధికారులు ఎప్పటికప్పుడు దృష్టిపెట్టి సమస్య పరిష్కారానికి కృషిచేయాలని బందరు ఆర్డీఓ ఐ కిషోర్ అన్నారు. శుక్రవారం గ్రామదర్శిని కార్యక్రమంలో బాగంగా చోరంపూడి పంచాయతీ ప్రత్యేకాధికారిగా ఆర్డీఓ ఐ కిషోర్ పాల్గొన్నారు. తొలుత పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాల్లో ఉన్న రికార్డులను, సిబ్బంది పనితీరును పర్యవేక్షించారు. అలాగే గ్రామంలో ఉన్న మంచినీటి చెరువును పరిశీలించి రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని గ్రామస్తులకు తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని మంచినీటి చెరువు నిర్వాహకులకు వివరించారు. నిరుపేదలకు ప్రభుత్వం నిర్మిస్తున్న గృహనిర్మాణలను పరిశీలించి గృహ లబ్ధిదారులకు సకాలంలో గృహనిర్మాణ సామాగ్రి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్డీఓ ఐ కిషోర్ గ్రామస్థులతో మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో సమస్యలు పరిష్కారం కోసం ఆయా శాఖాధికారుల దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి అదికారులు చర్యలు తీసుకుంటారన్నారు. అలాగే ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిరుపేదల గృహనిర్మాణాలు త్వరగతిన పూర్తిచేసేటట్లు చూడాలని అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో బంటుమిల్లి తహశీల్దారు ఎం సత్యనారాయణ, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ తిరుమాని శ్రీనివాసరావు, చోరంపూడి సర్పంచి రేవు నాగలక్ష్మి, గ్రామ కార్యదర్శి బాలాజీ, ఆయాశాఖధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రికార్డులు పరిశీలించిన తహశీల్దార్

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండలంలోని భూషణగూళ్ళ, చినపారుపూడి గ్రామాలలో ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు మురళి కిషోర్, శంకర్రావులు పాల్గొన్నారు. గ్రామంలోని ప్రాథమిక పాఠశాల, అంగనవాడి కేంద్రాలు, సచివాలయాలలోని రికార్డులను శుక్రవారం పరిశీలించారు. భూషణగూళ్ళ గ్రామంలో గురువారం అకాల వర్షాలకు పిడుగు పడి కొల్లి శ్రీనివాసరావుకు చెందిన రెండు ఎకరాలు వరికుప్ప దగ్ధమవడంతో సుమారు రూ.70 వేలు ఆస్తి నష్టం వాటిల్లిందని స్థానిక తహసీల్దార్ గ్రామదర్శినలో భాగంగా పరిశీలించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ఈఓపిఆర్డి ఎం. నాగిరెడ్డి, వీఆర్వో భగవంతురావు, పంచాయతీ కార్యదర్శులు సాంబశివరావు, నగేష్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న లేఅవుట్లను పరిశీలించిన జెడ్పీ సీఈఓ

విశాలాంధ్ర-అవనిగడ్డ : అవనిగడ్డలో గ్రామదర్శిని కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం గ్రామదర్శిని కార్యక్రమానికి ప్రత్యేక అధికారిగా జిల్లా పరిషత్ సీఈఓ గంజి శ్రీనివాసరావు, బిసి వసతి గృహాలు, సాంఘీక సంక్షేమ వసతి గృహాలను ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆరోగ్యకేంద్రం, రైతుభరోసా కేంద్రాలను జగనన్న లే అవుట్‌లను ఆయన పరిశీలించి పలు సూచనలు చేశారు. ఆయన వెంట ఇన్‌చార్జ్ ఎం.పి.డి.ఓ పి శైలజా కుమారి, ఎ.ఎస్.డబ్యూ.ఓ ఎస్ సాల్‌మాన్‌రాజు, పంచాయితీ కార్యదర్శి తోట శ్రీనివాసరావు, హాస్టల్ వార్డెన్ గణేష్ లతో పాటు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు. మోదుమూడిలో ఉయ్యూరు సబ్ డివిజన్ పంచాయితీ అధికారి ఎ.వి.ఎన్ నాంచారావు ఆధ్వర్యంలో గ్రామదర్శిని నిర్వహించి రైతు భరోసా కేంద్రం, జగనన్న లే అవుట్, పాఠశాల, ఆరోగ్యకేంద్రం, అంగనవాడీ పాఠశాల తదితర పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇ.ఒ రమాకుమారి, సచివాలయ కార్యదర్శి అశోక్, వి.ఆర్.ఒ ఎస్ నారాయణరావు పాల్గొన్నారు.

మహిళలకు ఆటల పోటీలు

విశాలాంధ్ర-గన్నవరం : క్రీడాప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో గన్నవరం మండల స్థాయిలో స్థానిక జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకొని మహిళలకు పోటీలు నిర్వహించారు. హెచ్ఎం నిమ్మగడ్డ రవీంద్రభవాని అధ్యక్షతన మ్యూజికల్ చైర్స్, పాటలపోటీలు నిర్వహించారు. కృష్ణాజిల్లా ఉపాధికల్పనా ఆఫీసర్ శ్రీ విక్టర్ బాబు మరియు అంతర్జాతీయ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర-గన్నవరం : విద్యుత్ లైన్లు మరమ్మతు నిమిత్తం గన్నవరం సెక్షన్ గన్నవరం సబ్ స్టేషన్ పరిధిలో 11కె.వి ఆర్టీసీ ఫీడర్ మరియు 11కె.వి శ్రీనివాస ఫీడర్ శనివారం మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీ సి పి డి సి ఎల్ గుణదల కార్యనిర్వాహక ఇంజనీర్ పి. హరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ ఉండని ప్రాంతాలు గ్యాస్ కంపెనీ ఏరియా. ఆర్టీసీ బస్టాండ్ ఏరియా. మెయిన్ రోడ్డు. శ్రీనగర్ కాలనీ దావాజీ గూడెం రోడ్డు. ఓల్డ్ ఎస్బిఐ రోడ్డు .మదర్ తెరిసా కాలనీ. ఎండిఓ ఆఫీస్ ఏరియా. సుబ్బారావు నగర్. విద్యానగర్. దావాజీ గూడెం. అల్లాపురం. రాజీవ్ కాలనీ. ఎస్ టి బి ఎల్ కాలనీ. పామర్తి నగర్. ప్రాంతాలలో సరఫరా సహకరించగలరని వారు కోరారు

మత్స్య ఉత్పత్తుల తయారీపై శిక్షణ

విశాలాంధ్ర-కోడూరు : పాలకాయతిప్పలో యు.ఎన్.డి.పి-జి.సి.ఎఫ్ సంయుక్త వారి ఆర్థిక సౌజన్యంతో మత్స్యశాఖవారు మత్స్యకార మహిళకు విలువ అధారిత మత్స్య ఉత్పత్తుల తయారీపై శిక్షణ నిర్వహించారు. మహిళలు మత్స్య సంపదతో అనేక రకాల వంటలు తయారు చేయటంపాటు వాటిని ఏలా విక్రయించాలో అనే అంశాలపై భవదేవరపల్లి ఫిషరీస్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖర్ తెలియచేసారు.మత్స్య సంపదను ఎండబెట్టి,వాటిని ప్యాకింగ్ చేసే విధానాం పై అవగాహన కలిపించారు.

నూతన పెన్షన్ విధానం పునఃసమీక్షకు కమిటీ ఏర్పాటు

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : నూతన పెన్షన్ విధానాన్ని పునఃసమీక్షకు కేంద్ర ఫైనాన్స్ సెక్రటరీ అధ్యక్షతన ఒక కమిటీ ఏర్పాటు చేస్తూ కేంద్రం నిర్ణయం తీసుకోవడం ఉద్యోగుల సాధించిన విజయం అని సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ విజయవాడ డివిజన్ సెక్రటరీ జి.ఎస్. శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఆల్ ఇండియా రైల్వేమెన్స్ ఫెడరేషన్, సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ సాగిస్తున్న పోరాటాల ఫలితంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ పార్లమెంట్‌లో నూతన పెన్షన్ విధానాన్ని పునఃసమీక్ష కు ఫైనాన్స్ సెక్రటరీ అధ్యక్షతన ఒక కమిటీ ఏర్పాటు చేశారన్నారు. 2004 నుండి కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలలో చేరిన వారందరికీ నూతన పెన్షన్ విధానం అమలు జరుగుతుందన్నారు. కార్మికుల్లో వున్న తీవ్రమైన నిరసన ను గమనించి ఆల్ ఇండియా రైల్వేమెన్స్ ఫెడరేషన్ సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ నూతన పెన్షన్ విధానానికి వ్యతిరేకంగా పాత పెన్షన్ పునరుద్ధరణ కోసం పోరాట మార్గం పట్టాయి అన్నారు. దానిలో భాగముగా నూతన పెన్షన్ విధానానికి వ్యతిరేకముగా రైల్వే ఉద్యోగులతోనూ వారి కుటుంబ సభ్యులతో ఫిబ్రవరి 21న రాష్ట్రపతికి మెయిల్ ద్వారా లక్షల మంది నిరసన తెలియచేసారు. అదే విధముగా దేశము లోని అన్ని ఆఫీస్‌ల ముందు ఉద్యోగులు పెద్ద సంఖ్యలో నిరసన ప్రదర్శనలు నిర్వహించామన్నారు. ఈనెల 21న దేశంలో అన్ని జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనలు నిర్వహించారన్నారు. ఈ నెల 31న పాత పెన్షన్ పునరుద్ధరణ కొరకు అల్ ఇండియా రైల్వే మేన్స్ ఫెడరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ శివ గోపాల మిశ్ర విజయవాడలో డివిజన్ వ్యాప్త రైల్వే కార్మికులతో సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

చుక్కల భూములపై రైతులకు పూర్తి హక్కులు

విశాలాంధ్ర-అవనిగడ్డ : చుక్కల భూములపై రైతులకు పూర్తి హక్కులు కలిగే విధంగా నిర్ణయం తీసుకుంటూ అసెంబ్లీలో జి.ఓ చేసిన సీఎం జగన్‌కి దివిసీమ రైతాంగం హర్షం వ్యక్తం చేస్తున్నారు. 12 ఏళ్లుగా స్వానుభవ రెవెన్యూ రికార్డులో కీలకంగా క్షేత్రస్థాయి విచారణ తరువాత విక్రయ హక్కులు కల్పిస్తూ రాష్ట్రంలో ఎన్నో ఏళ్ళగా పెండింగ్‌లో ఉన్న చుక్కల భూములకు పరిష్కారం లభించింది. గతం వరకు క్రయవిక్రయాలకు వీలులేని ఈ భూములను సదరు రైతు 12 సంవత్సరాల రెవెన్యూ రికార్డు కలిగి ఉంటే అమ్ముకునే హక్కు లభించనుంది. 12 సంవత్సరాల పాటు ఈనాం భూములను అనుభవిస్తున్న వారికి ఆయా భూములపై సర్వ హక్కులు లభించనున్నాయి. ఈ మేరకు ఉద్దేశించిన ఏపి చుక్కల భూముల పునఃపరిష్కారణ సవరణ బిల్లు తమ ఆంధ్ర ప్రాంత ఇనాములు (రద్దు, రైతురిలోనికి మార్పిడి) సమరణ బిల్లులకు అసెంబ్లీ ఆమోదించింది. తాజాగా ఆమోదించిని ఈ బిల్లుతో రాష్ట్రంలోని లక్షలమంది రైతులకు మేలు జరగనుంది. దశాబ్ద కాలంగా కేవలం అనుభవించే హక్కులతో సేద్యం రైతన్నలకు ఈ బిల్లు ఆమోదంతో క్రయవిక్రయాల హక్కులు లభించను న్నాయి. రైతుల భూములపై రెవెన్యూ రికార్డులు ఖచ్చితంగా ఉండి క్షేత్ర స్థాయిలో విచారణ చేసి పూర్తి స్థాయి హక్కులను కల్పించే ఈ చట్టం, క్షేత్ర స్థాయి విచారణ తదితర అంశాలపై అధికారులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. 12 ఏళ్లకు మించి రెవెన్యూ రికార్డులతో తహశీల్దార్ కార్యాలయంలో భూమి అమ్మకానికి సంబంధించిన హక్కు పత్రాల కోసం సంప్రదించాలి. త్వరలోనే వీటి అమలుపై రాష్ట్ర ప్రభుత్వం కమిటీ వేయనుంది. చుక్కల భూముల వాస్తవ అనుభవ ధారుల గుర్తింపు అనంతరం స్థానికంగా ఉన్న సచివాలయాల ద్వారానే రిజిస్ట్రేషన్ ప్రక్రియ కూడా పూర్తి చేసేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది.

కంపుకొడుతున్న రోడ్లు!

ప్రయాణం చేయాలంటే ముక్కు మూసుకోవాల్సిందే
- కొత్త బైపాస్ రోడ్డులో దారుణ పరిస్థితులు
- పట్టించుకునే నాధుడే కరువు

విశాలాంధ్ర-గుడివాడ : నిత్యం రద్దీగా ఉండే ప్రాంతం, జనావాసాలు నడుమ చెత్తను వేస్తూ మునిసిపల్ అధికారులు అనధికార డంపింగ్ యార్డును నెలకొల్పారు. ప్రైవేటు స్థలాల్లో మునిసాలిటీ చెత్త దర్శనమిస్తోంది. అనధికార డంపింగ్ యార్డుతో ప్రయాణీకులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఎంతటి వారైనా సరే కొత్త బైపాస్‌రోడ్డుపై ప్రయాణం చేయాలంటే ముక్కు మూసుకోవాల్సిందే.. ప్రభుత్వం ఎంతో అటహాసం ప్రవేశ పెట్టిన వాహనల ద్వారా ఇంటింటికి చెత్త సేకరణ పూర్తిగా విఫలమైయిందని, గతంలో ప్రతి బజారును శుభ్రం చేసి చెత్త పొగుచేసి, ఇంటిలోని చెత్తతో తీసుకు వెళ్ళే వారు నేడు వాహనంలో చెత్త సేకరించే వాళ్ళు రోడ్డు మీద ఉన్న చెత్త తీయడం లేదు, మేము వాహనం లోకి చెత్త సేకరించడానికి మధ్యాహనం అవుతుందని, రోడ్డు మీద ఉన్న చెత్త తీసే మేము భోజనానికి కుడా వెళ్ళే పరిస్థితి లేదని పారిశుద్ధ్య కార్మికుల చెబుతున్నారు.

గుడివాడ పట్టణంలో రోజువారీ సేకరించే తడి, పొడిచెత్తను తరలించేందుకు నందివాడ మండలం జనార్ధనపురం గ్రామ పరిధిలో డంపింగ్ యార్డును ఏర్పాటు చేశారు. ప్రతిరోజు మునిసిపల్ శానిటేషన్ సిబ్బంది సేకరించిన చెత్తను కొత్తగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వాహనం ద్వారా తరలిస్తూ ఉంటారు. ప్రైవేటు వ్యక్తులు చెరకు చెత్త, కోళ్ళ వ్యర్థాలు, ఫుడ్ వేస్ట్, తడి, పొడి చెత్తలను తరలించటం ప్రారంభించారు. అదే విధంగా ఏ రోజుకారోజు వేసిన చెత్తను తగలబెడుతున్నారు. రహదారిపైకి వస్తున్న చెత్తను ఎప్పటికప్పుడు జెసిబి సహాయంతో లోపలికి నెడుతున్నారు. ఫుడ్ వేస్ట్, పాలథిన్ కవర్లు మురుగు నీటిలో నానుతూ భరించలేని దుర్గంధాన్ని వెదజల్లుతున్నాయి. రహదారులపై సంచరించే పశువులు సైతం ఇక్కడికి వచ్చి వేసిన చెత్తను తినేందుకు ప్రయత్నిస్తూ చెత్తను రహదారిపైకి ఇద్చుకొస్తున్నాయి. వేసవికాలం వస్తే దోమల సంచారం తక్కువగా ఉండాలి కానీ నేడు ప్రతి వార్డులోను దోమలు ప్రజలపై దండా యాత్ర చేస్తున్నాయి. కొంత మంది మునిసిపల్ అధికారులు పుణ్యమా అని అనధికార డంపింగ్ యార్డు ఏర్పాటుతో పరిసర ప్రాంతాల్లో దోమలు విపరీతంగా పెరిగాయని ప్రజలు తెలుపుతున్నారు. ఇదే రహదారి గుండా విద్యార్థులు పాఠశాలలకు వెళ్ళుతుంటారు. బైపాస్ రోడ్డు కావటంతో నిత్యం రద్దీగా ఉంటుంది.

ప్రజలు గగ్గోలు...

మునిసిపల్ పాలకవర్గం లేకపోవడం వల్ల, అధికారులు ప్రజాప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని పని చేయాల్సి ఉంది. కానీ గుడివాడలో దీనికి భిన్నంగా జరుగుతోంది. అనధికార డంపింగ్ యార్డు పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజల అవస్థలు చెప్పలేనివి. పలుమార్లు మునిసిపల్ అధికారులకు స్థానికులు విన్నవించుకున్నారు. సమీప ప్రాంత ప్రజలు గగ్గోలు పెడుతున్నా పట్టించుకునేవారే కరువయ్యారు. ఏదిఏమైనా జనావాసాలు నడుమ నిత్యం రద్దీగా ఉండే కొత్త బైపాస్ రోడ్డులో మునిసిపల్ అధికారులు ఏర్పాటు చేసిన అనధికార డంపింగ్ యార్డును తొలగించాలని ప్రయాణీకులు కోరుతున్నారు.

పౌష్టికాహారం అభినందనీయం

ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ ఇందిరాదేవి

విశాలాంధ్ర-గుడివాడ : వరల్డ్ టీబి డే ను పురస్కరించుకొని ఎన్‌జివోస్ అధ్వర్యంలో పౌష్టికాహారం అందించడం అభినందనీయమని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ ఇందిరాదేవి అన్నారు. స్థానిక గుడివాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో శుక్రవారం జాతీయ క్షయ వ్యాధి దేను సందర్భంగా ప్రజలలో అవగాహన కల్పించేందుకు క్షయవాధి నిర్మూలన ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇందిరా దేవి ముఖ్యఅతిథిగా పాల్గొని ఎన్జీవోస్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార కిట్లను అందించి ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ గుడివాడ యూనిట్ అధ్యక్షుడు ఫరీద్ భాష, పలువురు వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

గర్భిణిలు, బాలింతలు పోషకాహారాన్ని తీసుకోవాలి

విశాలాంధ్ర-బంటుమిల్లి : గర్భిణీలు, బాలింతలు ఎక్కువ శాతం పోషకాహారాన్ని తీసుకుని ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనివ్వాలని బంటుమిల్లి, కృత్తివెన్ను మండలాల ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారిణి ఎం సముద్రవేణి అన్నారు. గర్భిణీలు, బాలింతలకు ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పోషకాహార విలువలపై అవగాహన సదస్సును శుక్రవారం ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో మండల పరిధిలోని మల్లేశ్వరం గ్రామంలో ఉన్న అంగన్వాడి కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారిణి ఎం సముద్రవేణి మాట్లడుతూ ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనివ్వాలంటే పోషకాలు కలిగిన ఆహారాన్ని గర్భిణీలు, బాలింతలు తీసుకోవాలన్నారు. ఎక్కువగా చిరుధాన్యాలైన రాగులు, జొన్నలు, కొర్రలు, సజ్జలు వంటివి తీసుకోవాలన్నారు. ఆకుకూరలు, మునగాకు, పొనగంటి ఆకుకూరలు ఎక్కువశాతం తీసుకోవాలన్నారు. ఈ పోషకాహారాలతో తల్లిబిడ్డ ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రేవు నాగలక్ష్మి, మహిళ పోలీస్, వైద్య సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు పి నాగేంద్రకుమారి, కె సుజాత, పి నాగమణి, సిహెచ్ వెంకటేశ్వరమ్మ, ఆశ వర్కర్ జె నాగలక్ష్మి, ఆయ ఎండి జరీనా బేగం, గర్భవతులు, బాలింతలు, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు

టి.బి నిర్మూలనపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి

విశాలాంధ్ర-అవనిగడ్డ : టి.బి వ్యాధి నిర్మూలన పై ప్రతి ఒక్కరూ భాధ్యతగా వ్యవహరించాలని టి.బి వైద్యులు శ్రీనివాసరావు సూచించారు. జాతీయ క్షయ నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ప్రభుత్వ వైద్యశాలలోని టి.బి వైద్యులు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి వైద్యశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ టి.బి నిర్మూలన సమాజ భాధ్యతగా అవగాహన కల్గిస్తూ టి.బి లక్షణాలు దగ్గు, జ్వరం, రాత్రి సమయాలలో చమటలు పట్టడం, బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని దగ్గరలోని ఆరోగ్య కార్యకర్తలు, ఆశాకార్యకర్తలు , అంగనవాడీ కార్యకర్తలను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో, ఆరోగ్య కార్యకర్తలు, ఆశావర్కర్లు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గోని అవగాహన ర్యాలీ పుర వీధులలో నిర్వహించారు.

ఆలయానికి రూ.1.70 లక్షల ఉత్సవ విగ్రహాలు

విశాలాంధ్ర-కూచిపూడి : రుక్మిణి సత్యభామ సమేతవేణుగోపాల స్వామి దేవాలయానికి రూ.1.70 లక్షల విలువ గల పంచలోహ ఉత్సవ విగ్రహాలను ప్రవాస భారతీయురాలు అందజేశారు. ఈ గ్రామానికి చెందిన డాక్టర్ ముమ్మనేని మాధవి (యూఎస్ఏ) సహకారంతో రూపొందిన ఈ మూర్తులను ఆమె తరపునమేనమామ విశ్రాంత ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మండవ వెంకటేశ్వరరావు (విజయవాడ)దంపతులు శుక్రవారం దేవాలయానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాలకమండలి అధ్యక్షుడు, బ్యాంకు విశ్రాంతి అధికారి మండవ కోటేశ్వరరావు, అర్చక స్వాములు దేవి సీతారామ హనుమాన్, దీవి వంశీ మోహన్ తదితర పండితులు పాల్గొన్నారు. విశేష కార్యక్రమాలను నిర్వహించనున్నారు.

బెంజి సర్కిల్ జంక్షన్ అభివృద్ధికి చర్యలు : కమిషనర్ దినకర్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : బెంజి సర్కిల్ జంక్షన్ అభివృద్ధికి చర్యలు చేపట్టాలని నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బెంజిసర్కిల్ జంక్షన్‌లో ఏర్పాటు చేస్తున్న పబ్లిక్ పింక్ టాయిలెట్స్‌ను కమిషనర్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టాయిలెట్స్ పనులు సత్వరమే పూర్తి చేయాలన్నారు. టాయిలెట్స్ పరిసరాల్లో మొక్కలు ఏర్పాటు చేసి పచ్చదనంతో పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలని ఆదేశించారు. బెంజిసర్కిల్ జంక్షన్‌లో కొత్త ఫ్లై ఓవర్ బ్రిడ్జి దిగువన ఏర్పాటు చేసిన గ్రీనరి అభివృద్ధి చేయటం, జంక్షన్‌లో పూర్తి స్థాయిలో పచ్చదనం పెంపొందించేందుకు చర్యలు తీసుకోవాలని ఉద్యానవన అధికారులకు సూచించారు. పాత ఫ్లై ఓవర్ బ్రిడ్జి దిగువున గ్రీనరి లేని ప్రదేశంలో గ్రీనరిని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో అదనపు కమిషనర్ కేవీ.సత్యవతి, ఈఈ ఏఎస్ఎన్ ప్రసాద్, ఏడీహెచ్ శ్రీనివాసు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ ఇక్బాల్ హుస్సేన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

చంద్రబాబు, లోకేష్ ఆశీస్సులతో ముందుకు వెళ్తా : వెనిగండ్ల



విశాలాంధ్ర-గన్నవరం : 2024 ఎన్నికల్లో గుడివాడ నియోజకవర్గంలో గెలిచి చంద్రబాబుకు, రాష్ట్ర ప్రజలకు బూతు పంచాంగం వినపడకుండా చేయడమే లక్ష్యమని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత వెనిగండ్ల రాము అన్నారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో శుక్రవారం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన జోన్-3 సమీక్ష సమావేశానికి వెనిగండ్ల రాము హాజరయ్యారు. సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎమ్మెల్సీ విజయం తెలుగుదేశం పార్టీకి నూతనోత్సాహాన్ని ఇచ్చిందన్నారు. ఇది పూర్తిగా చంద్రబాబుకే అంకితమన్నారు. చంద్రబాబు రాజకీయ చతురత, విజన్, స్పష్టమైన ప్రణాళిక వంటివన్నీ పనిచేస్తున్నాయని చెప్పుకొచ్చారు. తాజా పరిణామాలతో ప్రజల్లో, శాసనసభ్యుల్లో ప్రభుత్వం విశ్వాసాన్ని కోల్పోయిందనుకోవచ్చన్నారు. ఒక్కో నియోజకవర్గంలో దాదాపు 2 లక్షలమంది ప్రజలకు ఎమ్మెల్యేలు ప్రతినిధులని, వారికి సరైన గౌరవం ఇవ్వాలన్నారు. గౌరవం లేని చోట అసంతృప్తులు రావడం సహజమన్నారు. చంద్రబాబు దగ్గర ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులకు సముచిత గౌరవం, విలువ ఉంటాయన్నారు. వచ్చే ఎన్నికల్లో సరైన సమాధానం చెప్పేందుకు ప్రజలు ఎదురుచూస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యేలను డబ్బులు పెట్టి కొనాల్సిన అవసరం ఎవరికీ లేదన్నారు. ఈ విషయం సామాన్య ప్రజలకు కూడా అర్థమైందన్నారు. ఓడిపోయినప్పుడు ప్రజల్లో పరువు పోకుండా కాపాడుకునే ప్రయత్నంలో భాగంగానే వైసిపి నేతలు తెలుగుదేశం పార్టీపై బురద వేస్తున్నారని అన్నారు. గుడివాడ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యున్నతి కోసం సేవా కార్యక్రమాలు చేస్తున్నానని తెలిపారు. గుడివాడలో పుట్టి పెరిగానని, నా జీవితమే గుడివాడ అని, సహజంగానే గుడివాడంటే తనకు ఇష్టమన్నారు. గుడివాడ నియోజకవర్గంలో గత నాలుగు నెలలుగా పూర్తిస్థాయిలో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నానని తెలిపారు. మెగా జాబ్ మేళా నిర్వహించి నిరుద్యోగ యువకులకు మంచి కంపెనీల్లో ఉద్యోగాలను ఇప్పించానన్నారు. తాను కూడా అనవసర విషయాల జోలికి పోదల్చుకోలేదన్నారు. సేవ చేయడాన్ని మాత్రమే ప్రజలు ఇష్టపడుతున్నారన్నారు. సోదికి జనాలు స్పందించడం మాని చాలా కాలమైందన్నారు. పనిచేయడంలో పోటీ పడడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు. గుడివాడలో కొద్దిపాటి వర్షానికే ఇబ్బందికర పరిస్థితులు ఎదురవుతున్నాయన్నారు. ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో మోకాలి లోతు నీరు చేరిందన్నారు. గత 20 ఏళ్లుగా గుడివాడ నియోజకవర్గం అభివృద్ధికి దూరంగా మగ్గిపోతుందన్నారు. ఇప్పుడున్న రోడ్లన్నీ తెలుగుదేశం పార్టీ హయంలో వేసినవేనని వెనిగండ్ల రాము గుర్తు చేశారు.

ప్రణాళికతో పరీక్షలు రాయాలి : డీఈఓ సుల్తానా

విశాలాంధ్ర-గూడూరు: పదో తరగతి పరీక్షలు రాస్తున్న 145 మంది విద్యార్థులకు సబ్జెక్టులకు సంబంధించి అవగాహన, ప్రణాళిక విషయాలు గురించి విద్యార్థులను ప్రశ్నించి తెలుసుకున్నారు. సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారిని తాహెరా సుల్తానా మాట్లాడుతూ రాబోయే పబ్లిక్ పరీక్షలను ధైర్యంగా రాయాలంటే ముందుగా ఆరోగ్యంగా ఉండాలని ప్రణాళిక బద్ధంగా చదవాలని, చదవడం ఎంత ముఖ్యమో పరీక్షల్లో అదేవిధంగా ప్రజెంటేషన్ చేయటం కూడా అంతే ముఖ్యమని సూచించారు.. ఈ సందర్భంగా పాఠశాలలోని ఉపాధ్యాయ ఉపాధ్యాయులకు పలు సూచనలు అందించారు. విద్యార్థుల్లో నూతన ఉత్తేజం కలిగించడానికి ఈ కార్యక్రమం దోహదపడిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాండురంగారావు మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారిని విద్యార్థుల్లో మమైకమై వారి సందేహాలను నివృత్తి చేశారు.

మాచవరంలో ఇండియన్ బ్యాంక్ బ్రాంచ్ ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయవాడ మాచవరంలో ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ కళాశాల ఎదురుగా శుక్రవారం ఇండియన్ బ్యాంక్ నూతన బ్రాంచ్‌ను బ్రాంచ్‌ను ప్రారంభించారు. ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ కళాశాల ఎదురుగా ఈ నూతన బ్రాంచ్‌ను ప్రారంభించారు. ఇండియన్ బ్యాంక్ ఫీల్డ్ జనరల్ మేనేజర్ కె.ఎస్. సుధాకరరావు, ఎస్ఆర్‌కె సంస్థల చైర్మన్ బోయపాటి శ్రీనివాసరావులు ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా సుధాకరరావు మాట్లాడుతూ ఖాతాదారులతో పాటు ఇతర కార్పొరేట్ ఖాతాదారులకు అందుబాటులో చేసిన నూతన బ్రాంచ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మాచవరంలో ప్రాంతంలో ఖాతాదారులకు సత్వర సేవలందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. అలాగే తక్కువ వడ్డీకే బంగారు అభరణాల పై రుణాలు, కేవలం పది నిముషాలోనే ఖాతా ప్రారంభం. ఫిక్సెడ్ డిపాజిట్, లాకార్స్ సదుపాయం, శ్యాలరీ అకౌంట్స్, బిజినెస్ లోన్స్, హోమ్ లోన్స్‌లు ఉన్నాయని ప్రజలు ఇండియన్ బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విశాలాంధ్ర చీఫ్ అకౌంటెంట్ సిహెచ్. రాంబాబు, జోనల్ మేనేజర్ సుధారాణి, నూతన బ్రాంచ్ మేనేజర్ డీవీ.రమణ గుంటూరీ, ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ డిగ్రీ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ కే.భాగ్యలక్ష్మి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.సరళకుమారి, బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మొవ్వ కళాశాలకు సిట్టింగ్ స్క్వాడ్

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్ పరీక్షల్లో భాగంగా శుక్రవారం ఇద్దరు సభ్యులతో కూడిన సిట్టింగ్ స్క్వాడ్ బృందం పాల్గొన్నారు.ఈ పరీక్షలకు 192మందికి ఐదుగురు ఆబ్సెంట్ కావడంతో 187 మంది పరీక్షలు రాశారని సి ఎస్ కే కరుణ్ కుమార్, డిఓ ఎల్. హీరణ్మయి తెలిపారు.

నాలుగు గ్రామాలలో గ్రామదర్శిని

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు : మండలంలో శుక్రవారం గ్రామదర్శిని నిర్వహించారని ఇన్‌ఛార్జ్ ఎంపీడీఓ వి.దిలీప్ కుమార్ చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామదర్శిని ద్వారా ఆయా గ్రామాలలో

నివశిస్తున్న ప్రజా సమస్యలు అధికారులకు తెలుస్తున్నాయని అన్నారు. గుడ్లవల్లేరు, కూరాడ, కౌతవరం, పెంజంద్ర గ్రామాల్లో పర్యటించారన్నారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ శాఖ డైరెక్టర్ బి. గౌతమ్, జిల్లా రవాణా అధికారి పి. సీతాపతి రావు, వ్యవసాయశాఖ సంయుక్త సంచాలకురాలు ఎన్.రమాదేవి, జిల్లా విద్యాశాఖ సహాయ అధికారి యు.వి సుబ్బారావు లు పాల్గొని ఆయా శాఖలకు చెందిన సమస్యలను సమీక్షించారు.

విద్యార్థి ఆత్మహత్య !

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: హోటల్ మేనేజ్‌మెంట్ విద్యార్థి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డ ఘటన శుక్రువారం విజయవాడ ఇబ్రహీపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం కొత్త మూలపాడు గ్రామానికి చెందిన బీ.హరి నాథ్(18) విజయవాడలో ఓ హోటల్ మేనేజ్ మెంట్ 3వ సంవత్సరం చదువుతున్నాడు. తన బైక్ కావాలని తల్లీదండ్రులకు అడిగాడు. డబ్బులు లేవని తర్వాత ఇప్పిస్తామని చెప్పటంతో మనస్థాపంతో ఎవరులేని సమయంలో ఇంటి సందులో టెలిఫోన్ వైర్‌తో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈమేరకు ఇబ్రహీపట్నం పోలీసులు అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వన్‌టౌన్‌లో చైన్‌స్నాచింగ్

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: విజయవాడ బ్రాహ్మణవీధిలో శుక్రవారం చైన్‌స్నాచింగ్ జరిగింది. మల్లికార్జునపేటకు చెందిన లక్ష్మీ బ్రాహ్మణవీధిలో శివాలయం గుడికి వెళ్లేందుకు రోడ్డు పై నడుచుకుంటూ వెళ్తున్న సమయంలో గుర్తుతెలియని వ్యక్తి ఆమె మెడలోని మూడున్నర కాసుల బంగారం చైన్ లాక్కొని మరో బైక్ పై పరారైయ్యాడు. ఈమేరకు బాధితురాలు వన్‌టౌన్ పోలీసులకు ఆశ్రయించింది.

క్షయపై ప్రతి ఒక్కరు అప్రమత్తతో ఉండాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : ప్రపంచవ్యాప్తంగా ప్రధాన ఆరోగ్య సమస్యలలో క్షయ వ్యాధి (టిబి) ఒకటి ఇది మైకోబాక్టీరియం క్షయ ద్వారా సంభవించిన ఒక అంటు వ్యాధిపై ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని ఛాతీ వైద్యుడు ఎమ్.వి.సుబ్బారావు సూచించారు. శుక్రవారం ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా రైల్వే హాస్పటల్‌లో అవగాహన కార్యాక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న దేశాలలో ప్రపంచ జనాభాలో మూడింట ఒక వంతు జనాభాకి క్షయవ్యాధి ఉందని అంచనా వేయబడింది. ఇది ఒక అంటువ్యాధి వ్యాధి సోకిన వ్యక్తితో సాన్నిహిత్యం ద్వారా వ్యాపిస్తుంది. అశ్రద్ధ చేస్తే మరణానికి కారణమవుతాయి.ఈ వ్యాధి సాధారణంగా ఊపిరితిత్తులను ప్రభావితం చేస్తుంది, దీని కారణంగా నొప్పి (వాపు) సంభవిస్తుంది. కొన్నిసార్లు, టిబి మెదడు, వెన్నెముక లేదా కొన్నిసార్లు మూత్రపిండాలకు వ్యాపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం. సౌరిబాల, ఎసిఎమ్ఎస్ డాక్టర్ ఎమ్.జైన్,ఏసీఎంఎస్/అడ్మిన్ డాక్టర్ ఎల్.రవికాంత్, కన్సల్టెంట్ డాక్టర్ సత్యనారాయణ, ఏసీఎంఎస్ (సర్జన్) డాక్టర్ మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

స్వరాజ్యమైదానంలో బాబూ జగజ్జీవన్ రామ్ విగ్రహం పెట్టాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : స్వరాజ్యమైదానంలో స్మృతివనం పేరుతో ప్రభుత్వం 125 అడుగుల డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేస్తుందని దాని ప్రక్కన డా.బాబూ జగజ్జీవన్ రామ్ విగ్రహం కుడా ఏర్పాటు చేయాలని ఎపి యంఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పేరుపోగు వెంకటేశ్వరరావు మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం గాంధీనగర్‌లోని హోటల్ ఐలాపురంలో దళిత, గిరిజన సంఘాల అధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. దీనికి అధ్యక్షత వహించిన ఆయన మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ అంటరాని బ్రతుకుల విముక్తి కోసం పోరాడి వారి ఎదుగుదలకు విద్య, ఉద్యోగం, రాజకీయ రిజర్వేషన్లను రాజ్యాంగంలో ప్రతిపాదిస్తే ఆ రిజర్వేషన్లను అమలు చేయడంలో కీలకపాత్ర వహించిన ఘనత డా బాబూ జగజ్జీవన్ రామ్‌దేనని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి డా.బాబూజగజ్జీవన్‌రామ్ విగ్రహం పెడుతున్నట్లు ప్రకటన చేయాలని, లేకుంటే ఏప్రిల్ 5వ తేదీన గిరిజన సంఘాలతో అమరణ నిరాహారదీక్ష చేపడతామన్నారు. ఈ సమావేశంలో జై మాదిగ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొదమల బెంజిమెన్, నవ్యమాదిగ చర్మకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెంజర్ల సుబ్బారావు, ఆదివాసి సంఘం రాష్ట్ర అధ్యక్షులు అనుముల వంశీ,పూనూరు జార్జి పాల్గొన్నారు.

విశాలాంధ్ర
ఎన్టీఆర్ జిల్లా

నడిపల్లి రాము హంతకులను అరెస్టు చేయాలి

దళిత హత్యలపై సీఎం ప్రత్యేక సమావేశం జరపాలి : డీహెచ్‌పీఎస్

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ఇటీవల కాలంలో దళితులపై హత్యలు, అత్యాచారాలు హద్దు మీరుతున్నాయని, కాకినాడలో ఎమ్మెల్సీ అనంతబాబు చేసిన హత్యపై తగిన చర్యలు తీసుకోవాలని, ఈనెల 21వ తేదీన కాకినాడ జిల్లా తొండగి మండలం శృంగవృక్ష గ్రామంలో దురహంకారులు చేసిన దాడిలో నడిపిల్లి రాము హత్యకు కారకులను అరెస్టు చేయాలని డీహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జేవీ.ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి బుట్టి రాయప్ప శుక్రవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. తక్షణం హంతకులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి తక్షణ పరిహారాలను అందించాలన్నారు. వరుసగా దళితులపై జరుగుతున్న అకృత్యాల్లో నిందితులకు సరైన శిక్షలు పడనందు వల్లే హంతలు మరింత నిర్భయంగా వ్యవహరిస్తున్నారన్నారు. సాధారణ కేసులు నమోదుచేసి చేతులు దులుపుకుంటున్న పోలీసులు, అధికార వ్యవస్థల తీరుతెన్నులపై సీఎం స్వయంగా సమావేశం నిర్వహించి చర్యలు తీసుకోవాలన్నారు. దళితులు, పేదలు ఎంతో నమ్మకంతో గెలిపించుకున్న వైసీపీ ప్రభుత్వం ఆర్థిక, సామాజిక వివక్షతలకు గురవుతున్న వర్గాల ప్రజలకు నమ్మకం కలిగించే విదంగా నేరస్తులకు తగిన గుణపాటం చెప్పి దళిత వర్గాల ప్రజలకు అండగా ఉండాలని కోరారు. దళితులు తమపై జరుగుతున్న దాడులను తిప్పికొట్టేందుకు ఐక్య పోరాటాలు నిర్వహించాలని వారు పిలుపునిచ్చారు.

చిన్నం పెంచలయ్యకు కే.విశ్వనాథ్ విశిష్ట సేవారత్న, కళారత్న పురస్కార అవార్డు ప్రధానం

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : విజయశ్రీ సాంస్కృతిక సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కార్యదర్శి బందారు నరసింహారావు ఆధ్వర్యంలో ఉగాది సందర్భంగా చిన్నం పెంచలయ్యకు కే.విశ్వనాథ్ విశిష్ట సేవారత్న, కళారత్న పురస్కార అవార్డు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన్ను పలువురు నగర ప్రముఖులు, కళాకారులు, కళలు, సాంస్కృతిక రంగాలకు చెందిన సంఘాల నాయకులు అభినందించారు. వివిధ రంగాల్లో సేవలు అందించిన వారికి కళా తపస్వి సినీ దర్శకులు, నటులు పద్మశ్రీ దాదాసాహెబ్ పాల్కే అవార్డు గ్రహీత కే.విశ్వనాథ్ సంకల్ప పురస్కారాల్లో భాగంగా కళ కళకోసం కాదు కళ ప్రజల కోసమంటూ నిరంతరం కళాకారుల సమస్యల పరిష్కారానికి సాంస్కృతిక ఉద్యమాలు నిర్మించి సమస్యల సాధనకు నిరంతరం పరితపించే వ్యక్తి పెంచలయ్యని వ్యక్తలు పేర్కొన్నారు. సాంస్కృతిక రంగ, సామాజిక సేవా రంగాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి బాధలను పాటలు, ఆటల రూపంలో ప్రజలను చైతన్య పరుస్తూ అందిరి ఆధరాభిమానాలు పొందిన వ్యక్తి పెంచలయ్యన్నారు. ఈ నేపధ్యంలో ఏపీ ప్రజానాట్య మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికై జార్ఖండ్‌లో జరిగిన జాతీయ మహాసభల్లో కూడా పాల్గొనడం కళామతల్లి ముద్దుబిడ్డని అన్నారు. కళాకారులకు గుర్తింపు కార్డులు, ఇళ్ల స్థలాలు, పింఛన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా చిన్నం పెంచలయ్య మాట్లాడుతూ విజయశ్రీ సాంస్కృతిక సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు నరసింహారావు అవార్డును తనకు ఇవ్వటం సంతోషంగా ఉందన్నారు. ఈ స్ఫూర్తితో నిరంతరం సాంస్కృతిక రంగాన్ని ముందుకు తీసుకువెళ్లి జానపద కళాకారులకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆయుర్వేద వైద్యులు సుమన్, ప్రసన్న రాములు, నేషనల్ అవార్డు గ్రహీత రత్నకుమారి, సంస్థ వ్యవస్థాపకులు శ్రీనివాస్ భరద్వాజ్, సహాయ కార్యదర్శి వరపర్ల సురేష్ గ్రామీణ చెక్క భజన గురువులు మల్లిఖార్జున, రాము పాల్గొన్నారు.

సీపీఐ నాయకులు రామిశెట్టి వర్ధంతి

విశాలాంధ్ర-గంపలగూడెం : భారత కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధి కోసం నమ్మిన సిద్ధాంతం కోసం రామిశెట్టి కృష్ణయ్య తీవ్రంగా కృషి చేశారని సీపీఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తూము కృష్ణయ్య అన్నారు. మండలంలోని ఊటుకూరు గ్రామంలో శుక్రవారం భూపేష్ గుప్తాభవన్ సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన రామిశెట్టి కృష్ణయ్య రెండవ వర్ధంతి కార్యక్రమంలో ముందుగా రామిశెట్టి కృష్ణయ్య, రామిశెట్టి వేణుగోపాల్, రావుల విగ్రహాలకు సీపీఐ తిరుపూరు నియోజకవర్గ కార్యదర్శి షేక్ నాగుల్‌మీరాతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో తూము కృష్ణయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు చిలుకూరి వెంకటేశ్వరావు, షేక్ నాగుల్‌మీరా, పార్టీ సీనియర్ నాయకులు పసుపులేటి వెంకయ్య, కాంగ్రెస్ నాయకులు రామిశెట్టి జయరాజు, వైసీపీ నాయకులు రామిశెట్టి శ్రీరామ్ మూర్తి, సీపీఐ మండల కార్యదర్శి ఉన్నం సాంబశివరావు, పార్టీ సీనియర్ నాయకులు సిద్ధి వైకుంఠరావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ నాయకులు మల్లాది కృష్ణ, తెలగారపు నాగేశ్వరరావు, రామిశెట్టి కృష్ణయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం సీపీఐ నాయకులను శాలువాలతో సన్మానించారు.

వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

సీపీఐ నందిగామ నియోజకవర్గ కార్యదర్శి చుండూరు సుబ్బారావు

విశాలాంధ్ర-నందిగామ: పది రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలతో తీవ్రంగా నష్టపోయిన మొక్కజొన్న, మిర్చి రైతులను ప్రభుత్వం ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని సీపీఐ నందిగామ నియోజకవర్గ కార్యదర్శి చుండూరు సుబ్బారావు ఓ ప్రకటన ద్వారా శుక్రవారం డిమాండ్ చేశారు. సీపీఐ ఆధ్వర్యంలో గతంలో ఎన్నోసార్లు మిర్చి రైతులను ఆదుకోవాలని అనేకసార్లు వినతిపత్రాలు ఇచ్చామని, ప్రభుత్వం నుంచి స్పందనలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ములిగే నక్కపై తాటికాయ పడ్డట్టు రైతుల పరిస్థితి ఈ తుఫానుతో అగమ్య గోచరంగా మారిందని ఇటువంటి తరుణంలో రైతులు నిస్సహాయత కోల్పోతారని అటువంటి వారికి ప్రభుత్వం అండగా నిలబడాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన కోరారు. రైతన్న ఆరుగాలం శ్రమించి పంట కోసుకునే సమయంలో వర్షాలతో మొక్కజొన్న నేలమట్టమైందని, మిర్చి రైతుల పరిస్థితి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదన్నారు. ప్రతి రైతులకు మార్కెట్ మద్దతు ధర లేక ఇప్పటికి ఇళ్లల్లో పత్తిని ఉంచుకుంటే ప్రభుత్వం పట్టించుకున్న దాఖలు లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం కూడా ప్రత్తి రైతులపై నిరంకుశ వైఖరి వ్యవహరిస్తోందని దిగుమతి సుంకానికి రాయితీ ఇస్తూ దేశీయ పత్తి రైతులపై కక్ష సాధింపు చర్యలు చేస్తుందని అన్నారు. భారతదేశంలో ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో లక్షల టన్నుల్లో ప్రత్తి నిల్వలు ఉంటే ఎందుకు దిగుమతి చేసుకుంటున్నారని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సిన రాష్ట్ర ప్రభుత్వాలు ఏం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే పత్తికి సరైన గిట్టుబాటు ధర అందించాలని, నష్టపోయిన మొక్కజొన్న, మిరప రైతులను ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని సీపీఐ తరఫున డిమాండ్ చేశారు.

సబ్సిడీపై బోర్‌వెల్స్ ఉపకరణాల పంపిణీ

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : అమృత్ జలధార యువ పారిశ్రామికవేత్తల పథకం కింద బోర్‌వెల్స్, డ్రిప్, స్ప్రింక్లర్‌లు ఏర్పాటు చేసుకునేందుకు అర్హులైన ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారుల జాబితాను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు అధికారులను ఆదేశించారు. అమృత్ జలధార పథకం లబ్ధిదారుల ఎంపికపై శుక్రవారం కలెక్టర్ నగరంలోని ఆయన కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుసుచిత్ జాతి అభ్యుదయ యోజన(అజయ్) అమృత్ జలధార పథకం ద్వారా కనీసం 2.5 ఎకరాల సాగు భూమి కలిగి ఈ ఏడాది బ్యాంకుల ద్వారా రుణాలు పొంది బోర్‌వెల్స్, డ్రిప్, స్ప్రింక్లర్‌లను ఏర్పాటు చేసుకున్న వారికి ఆర్థిక సహాయం చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించినట్లు తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో బ్యాంకుల నుండి రుణాలకు ఎంపికైన లబ్ధిదారులకు యూనిట్‌కు 50 వేలుగాని, ప్రాజెక్టు వ్యయంలో 50 శాతం ఈ రెండింటిలో ఏది తక్కువైతే ఆ మొత్తాన్ని ఆర్థిక సహాయంగా అందించాలన్నారు. నీటి పారుదల లేని భూములను, వ్యక్తిగతంగా, సాముహికంగా వ్యవసాయం చేస్తున్న ఎస్సీల వార్షికదాయం రూ.3 లక్షలలోపు ఉన్న వారిని లబ్ధిదారులుగా ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. మార్చి 31లోపు లబ్ధిదారులను ఎంపిక చేసి మంజూరు పత్రాలు అదించాల్సి ఉందని, జిల్లా బీసీ అభివృద్ధి సంస్థ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ, భూ గర్భ జల శాఖ, వ్యవసాయ ఉద్యాన శాఖాధికారులు, లీడ్ బ్యాంకు మేనేజర్లు సమన్వయంతో లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలన్నారు. అమృత్ జలధార పథకం ద్వారా ఆర్థిక సహాయం పొందేందుకు అర్హులైన లబ్ధిదారులతో ధరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా అప్‌లోడ్ చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో బ్యాంకుల నుండి బోర్‌వెల్స్, డ్రిప్, స్ప్రింక్లర్‌లు రుణాలు పొంది అమృత్ జలధార ఆర్థిక సహాయం కొరకు ధరఖాస్తు చేసుకునే లబ్ధిదారుల ఆధార్ నెంబర్, వార్షిక ఆదాయం, ఎస్సీ కుల ధృవీకరణ పత్రం, గతంలో బ్యాంకు నుండి లోన్ పొందిన వివరాలు, బ్యాంక్ బాకాయి వివరాలు అందజేయాలని ఆదేశించారు. జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారిని బీ.చంద్రలీల, డ్వామా పీడీ జే.సునీత, భూగర్భజల శాఖాధికారి బీ.నాగరాజు, పరిశ్రమల శాఖాధికారి ఎంవీ.శేఖర్ పాల్గొన్నారు.

సీపీఐ నాయకులు వల్లూరి వెంకటేశ్వరరావు మృతి

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : సీపీఐ సీనియర్ నాయకులు వల్లూరి వెంకటేశ్వరరావు (89) శుక్రవారం ఉదయం బాబాజీపేటలోని ఆయన గృహం వద్ద వృద్ధాప్యంతో మృతి చెందారు. సిమెంట్ ఫ్యాక్టరీలో పనిచేసిన ఆయన ఏఐటీయూసీ నాయకత్వంలో పనిచేశారు. 50 ఏళ్ళుగా పార్టీ నిర్వహించిన అనేక కార్యక్రమాలు, పోరాటాల్లో చురుగ్గా పాల్గొన్నారు. వృద్ధాప్యంతో గత కొంత కాలంగా ఇంటికి పరిమితమైన ఆయన మరణవార్త తెలిసిన వెంటనే సీపీఐ నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు, ఇంటికి వెళ్లి ఆయన మృతదేహంపై పార్టీ జెండా కప్పి శ్రద్ధాంజలి ఘటించారు. సీపీఐ నగర సహాయ కార్యదర్శి నక్కా వీరభద్రరావు, మూళి శివన్నారాయణ, శేషగిరిరావు, సామ్రాజ్యం తదితరులు శ్రద్ధాంజలి ఘటించారు.

విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయాలి : డీఈఓ రేణుక

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : జిల్లాలోని ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత ప్రవేశాలను కల్పించాలన్న ఉచిత నిర్బంధ విద్యా హక్కు చట్టాన్ని ఈ విద్యా సంవత్సరం నుండి ఖచ్చితంగా అమలు చేసేలా ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలను ఆదేశించినట్లు జిల్లా విద్యా శాఖాధికారి సీవీ.రేణుక తెలిపారు. ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో ఉచిత నిర్బంధ విద్యా హక్కు చట్టం అమలుపై శుక్రవారం జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉచిత నిర్బంధ విద్యా హక్కు చట్టం 12(1) (సి) ప్రకారం 2023-24 విద్యా సంవత్సరం నుండి జిల్లాలో ఐబీ, ఐసీఎస్ఇ, సీబీఎస్ఇ, స్టేట్ సిలబస్‌లను అమలు చేస్తున్న అన్ని ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో ఒకటవ తరగతిలో పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత ప్రవేశాలను కల్పించాలన్న ఆదేశాలను ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యలు ఖచ్చితంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. 25 శాతం సీట్లలో అనాద బాలలు, దివ్యాంగులు, హెచ్ఐవీ బాధిత కుటుంబాలకు చెందిన పిల్లలకు 5 శాతం, ఎస్సీలకు 10 శాతం, ఎస్టీలకు 4 శాతం, ఓసీ, బీసీ, మైనార్టీ వర్గాల్లోని నిరుపేదలకు 6 శాతం కేటాయించడం జరిగిందని ఆయా వర్గాలకు కేటాయించిన సీట్లలో వారికి ప్రవేశాలు కల్పించాలని తెలిపారు. జిల్లాలోని ఉప విద్యా శాఖాధికారులు, మండల విద్యా శాఖాధికారులు, సంబంధిత ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలను, గ్రామ వార్డు సచివాలయ సిబ్బందిని, విద్యార్థుల తల్లిదండ్రులు సహాయపడి ఈ విద్యా సంవత్సరంలో 1వ తరగతిలో అర్హులైన ప్రతి ఒక్కరికి అడ్మిషన్ ప్రక్రియ పూర్తి చేసేలా ఆదేశించామన్నారు.

బాలికలకు అవగాహన సదస్సు

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: బాలికల స్వీయ రక్షణ, శారీరక ఆరోగ్య పరిస్థితులపై ప్రజ్వల స్వచ్ఛందసంస్థ ప్రతినిధులు శుక్రవారం విద్యార్థినులకు అవగాహన కల్పించారు. స్థానిక శ్రీశ్రీ, సెయింట్‌థెరిస్సా బాలికోన్నత పాఠశాలల్లో జరిగిన ఈ కార్యక్రమంలో సంస్థ రాష్ట్ర సమన్వయకర్త వై.చంద్రయ్య, సహాయ సమన్వయకర్త జె.వినోద్‌కుమార్‌లు ప్రసంగించారు. తమ సంస్థ మానవ అక్రమ రవాణా, వాణిజ్యపరమైన లైంగికదోపిడీ అంశాలపై పోరాడుతుందని, 25వేలకు పైగా బాధితులకు పునరావాస కార్యక్రమాలు చేపట్టామని ఈ సందర్భంగా వారు వివరించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీవో లలితకుమారి, సూపర్‌వైజర్ రమాదేవి, ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు సిస్టర్ జూలియట్, ఎం.రఘునాథ్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయ నియామకాలకు దరఖాస్తులు

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: జిల్లాలోని గురుకుల సంక్షేమశాఖ నిర్వహించే విద్యాలయాల్లో ఉపాధ్యాయ నియామకాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా గురుకుల విద్యాలయాల సమన్వయాధికారి జి.జాన్సన్ దేవరాజ్ తెలిపారు. అర్హులైన అభ్యర్థులకు ఔట్‌సోర్సింగ్ విధానంలో నియామకాలు ఉంటాయని ఆయన తెలిపారు. ఆర్ట్, క్రాఫ్ట్, మ్యూజిక్ ఉపాధ్యాయులు పాఠశాల విద్య కొరకు, ఫిజికల్ డైరక్టర్ కళాశాల విద్యకు నియమించటం జరుగుతుందన్నారు. మహిళలకు మాత్రమే కేటాయించిన ఈ నియామకంలో రోస్టర్ ప్రకారం రిజర్వేషన్ అమలవుతుందన్నారు. వివరాలకు 9491110211ను సంప్రదించాలన్నారు.

దోమల నిర్మూలనకు ఫ్రైడే డ్రై డే పాటించాలి

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగరంలో దోమల లార్వా నిర్మూలనకు ప్రజలు ఫ్రైడే డ్రై డే పాటించాలని నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, నగర డిప్యూటీ మేయర్ అవుతు శైలజరెడ్డి తెలిపారు. నగర మేయర్, నగర డిప్యూటీ మేయర్, స్థానిక కార్పొరేటర్ బీఎస్‌వీ జానారెడ్డి 30 డివిజన్‌లోని దేవినగర్, బుడమేరు కట్ట ప్రాంతాల్లో డ్రోన్ ద్వారా ఎంఎల్ ఆయిల్ పిచికారి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడతూ నగరంలో చేపట్టిన సంబందించి కాలువలు, మురికిగుంటల్లో నీరు నిల్వ ఉండే ప్రదేశాల్లో దోమల లార్వా నిర్మూలనకు యాంటీ లర్వాల్ ఆపరేషన్ పనులు చేపట్టినట్లు తెలిపారు. నీటి ప్రవాహం సక్రమంగా లేని మేజర్ డ్రెయిన్, ప్రధాన కాలువ అంచుల వెంబడి మలేరియ సిబ్బంది ద్వారా ఎంఎల్ ఆయిల్ స్ప్రేయింగ్ నిర్వహించటం జరుగుతుందని, సిబ్బంది వెళ్ళుటకు అవకాశం లేని చోట్ల డ్రోన్ సహాయంతో ఆయిల్ స్ప్రే చేస్తున్నట్లు తెలిపారు. నగరంలో దోమల నివారణకు ప్రతి రోజు హ్యాండ్, లితో ఫోగ్గింగ్ యంత్రముల ద్వారా ఫాగింగ్ నిర్వహిస్తూ నీరు నిలువ ఉండే ప్రదేశాల్లో ఆయిల్ బాల్స్ వేయటం, పీడీపీ వర్క్ లార్వా గుర్తించిన ప్రదేశాల్లో కల్వర్ట్‌ల క్రింద పై రత్రం పవర్ స్ప్రేతో స్ప్రే చేస్తున్నట్లు తెలిపారు. దోమల లార్వా వృద్ధి, నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలపై సచివాలయ సిబ్బంది ద్వారా ప్రతి ఇంటికి అవగాహన కల్పించేలా ఆదేశాలు ఇవ్వటం జరిగిందన్నారు. నివాసాల్లో వాడుకపు నీటిలో దోమల లార్వా ఉత్పత్తి కాకుండా నగర ప్రజలు విధిగా ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని, మీ ఇంటిలోని వాడుకపు నీటి డ్రమ్ములు, కుండీలు, వాటర్ ట్యాంక్‌లను శుభ్రపరచుకోవాలని సూచించారు. ఇంటి పరిసరాల్లోని కొబ్బరి బొండాలు, పనికిరాని సామాగ్రిలో నీటి నిల్వల్లో దోమలకు అవాసాలుగా కాకుండా చూసుకోవాలని సూచించారు.

వృద్ధులకు దుస్తులు పంపిణీ



విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : ముచ్చింతల గ్రామానికి చెందిన కోలకాని దేవ కరుణమ్మ బాల స్వాముల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు సుమారు 60 మంది వృద్ధులకు బట్టలు పంపిణీ చేశారు వారి కుమారులు ఫాదర్ కోలకారి మరియన్న యోబు, మనువడు ఫాదర్ జైపాల్ రాయులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జక్కులూరి రాంబాబు ముచ్చింతాల ఆర్సీఎం చర్చి విచారణ ఫాదర్ దేవకుమార్ పాల్గొన్నారు.

కోనేరు నిర్మాణానికి నగదు వితరణ



విశాలాంధ్ర-గంపలగూడెం : ప్రముఖ పుణ్యక్షేత్రమైన, నెమలి గ్రామంలో వేంచేసి ఉన్న వేణుగోపాల స్వామి వారి దేవస్థానం ఆవరణలో నిర్మిస్తున్న కోనేరు నిర్మాణానికి తెలంగాణ రాష్ట్రం సోమవారం గ్రామ వాస్తవ్యులు గొల్లపూడి కృష్ణారావు- విజయలక్ష్మి మనుమడు మనుమరాలు రాయల ధరహాస్, రాయల చిరాన్విలు శుక్రవారం రూ.50,116 దేవాలయ సిబ్బందికి అర్చకులకు అందజేశారు. దాతలకు స్వామివారి దర్శనం అనంతరం అర్చక బృందం ఆలయాచారం ప్రకారం సత్కరించి స్వామివారి ప్రసాదములు అందజేశారు.

క్షయ నివారణపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-వీరులపాడు : క్షయ వ్యాధిపై అపోహలు పెట్టుకోకుండా సరైన వైద్య సహాయం పొంది నివారించుకోవచ్చని ఎంపీపీ కోటేరు లక్ష్మి అన్నారు.వీరులపాడు మండలం అల్లూరు గ్రామం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ప్రపంచ క్షయ నివారణ దినం సందర్భంగా ఎంపీపీ ఆరోగ్య సిబ్బంది మరియు విద్యార్థులతో కలిసి పెద్దాపురం గ్రామంలో అవగాహన ర్యాలీ శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్షయ వ్యాధి నిర్మూలనకు అందరు కృషి చేయాలని, క్షయ వ్యాధి నివారణకు మందులను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా అందుబాటులో ఉన్నాయని ఆమె అన్నారు. వైద్యులు గౌతమ్ మాట్లాడుతూ క్షయ వ్యాధి లక్షణాలు ఉన్నవారు సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో పరీక్షలు చేయించుకుని ఆరు నెలల పాటు మందులు వాడితే క్షయ వ్యాధి నివారించవచ్చన్నారు. క్షయ వ్యాధి లక్షణాలను సులభంగా గుర్తించి వచ్చినని, రెండు వారాల నుంచి దగ్గు ఉండటం, సాయంత్రం పూట జ్వరం రావడం, ఆకలి మందగించడం బరువు తగ్గటం, చాతిలో నొప్పి, తెమడలో రక్తం చారలు కనపడటం క్షయ వ్యాధి లక్షణాలని తెలిపారు. క్షయ వ్యాధి పరీక్షలు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రులు మరియు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్ర సిబ్బంది, ఏఎన్‌ఎంలు, విద్యార్థులు పాల్గొన్నారు.

భూ సర్వే పై గ్రామ సభలు

విశాలాంధ్ర-వీరులపాడు: సమగ్ర భూ సర్వేపై పల్లంపల్లి, రామాపురం, వీరులపాడు, దొడ్డ దేవరపాడు, వి అన్నవరం గ్రామాలలో శుక్రవారం గ్రామ సభలు నిర్వహించారు. గ్రామసభలో తహశీల్దార్ ఆశయ్య పాల్గొన్నారు. భూ సర్వేతో రైతులకు ఏ విధంగా ఉపయోగపడుతుందో గ్రామస్తులకు తెలిపారు. అనంతరం క్షేత్రస్థాయిలో సర్వేయర్లకు, గ్రామ రెవెన్యూ అధికారులకు, రెవిన్యూ సిబ్బందికి తగు సూచనలు చేశారు.

CHANGE OF NAME

I, VIDHA BAFNA, W/o. Nikhil Kumar Bafna, R/o. D.No.11-14-2, Flat No.202, Sri Sairam Towers, Velagaletivari Street, Vijayawada - 520001, N.T.R. District. A.P. Indian. I have changed my name **VIDHA KOTHARI** (Old Name) to **VIDHA BAFNA** (New Name). Hence here after all documents and correspondence will be continue with my New Name **VIDHA BAFNA** vide affidavit dt. 20-03-2023.

రాహూల్ పై అనర్హత వేటు బీజేపీ దురహంకారమే

ఏఐసీసీ సభ్యుడు కొలనుకొండ శివాజీ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): కాంగ్రెస్ ఎంపీ రాహూల్ గాంధీ పై అనర్హత వేటు వేయడాన్ని ఏఐసీసీ సభ్యుడు కొలనుకొండ శివాజీ తీవ్రంగా ఖండించారు. రాహూల్ లోక్‌సభ సభ్యత్వం రద్దు చేయడం బీజేపీ నియంతృత్వం, దురహకారమే అని మండిపడ్డారు బీజేపీ పాలనలో ప్రజాస్వామ్యంలో రాజ్యాంగ హక్కులు ప్రమాదంలో పడ్డాయని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం రాజకీయ ప్రత్యర్థులను అణిచివేయడానికి ఈడి, సిబిఐ, ఇతర కేంద్ర ప్రభుత్వ ఇంటిలిజెన్సీ సంస్థలను ఉపయోగించి, తప్పుడు కేసులు పెట్టి, జైళ్ళకు పంపించి, వ్యస్థలను నిర్వీర్యం చేస్తుందన్నారు. ఇలాంటి ప్రయత్నాన్ని త్రిప్పి కొడతామని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ చేసే ఆందోళనా కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వామ్యాన్ని కావాలని కోరారు.

డప్పు కళాకారుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : భారత దేశంలోనే అతి ప్రాచీనమైన సాంప్రదాయ కళ డప్పు దానిని నమ్ముకుని జీవిస్తున్న కళాకారుల పట్ల ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేస్తుందని తక్షణం తమ సమస్యలు పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ డప్పు కళాకారుల సంఘం అధ్యక్షప్రధాన కార్యదర్శి యం.డి.ఆంద్‌బాబు,గుండిమెడ క్రాంతికుమార్ డిమాండ్ చేశారు.శుక్రవారం ధర్నాచౌక్ వద్ద డప్పు కళాకారులు నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో లక్షన్నరకు పైగా దళితులు నమ్ముకుని ఈ వృత్తి చేస్తూ బతుకుతున్నారన్నారు. అంటరానితనాన్ని, అవమానాలను బరిస్తూనే వృత్తి చేస్తున్న డప్పు కళకు 2013 వరకు వృత్తి గుర్తింపు కలగలేదన్నారు.2019 దాకా పెన్షన్ లేదన్నారు.నేటికీ తాము అనేక రకాల ఇబ్బందులను భరిస్తూనే బతుకుతున్నామన్నారు. తక్షణం డప్పు కళాకారుల పెన్షన్ వయసును 45 సం.రాలకు తగ్గించి పెన్షన్‌ను రూ 5000లకు పెంచాలన్నారు. డప్పు, చర్మకారుల పెన్షన్ నమోదుకు ఉన్న ఆటంకాలను తొలగించాలి. వెంటనే డిజిటల్ సర్టిఫికెట్ ఇవ్వాలి, ఇచ్చేదాకా 'సెల్ఫ్ డిక్లరేషన్ ఆధారంగానే ఆన్‌లైన్‌లో చేయించు కోవాలన్నారు. డప్పు కళాకారులందరికి గుర్తింపు కార్డులు,నాణ్యమైన డప్పు డ్రస్సు గజ్జలు వయసుతో సంబందం లేకుండా పంపిణీ చేయాలన్నారు. ప్రభుత్వ పథకాల ప్రచారంలో తమకు ప్రదమ ప్రాధాన్యత ఇచ్చి భృతిని కల్పించాలన్నారు. ప్రభుత్వమే అన్ని జిల్లాల్లో డప్పుకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలి.డప్పు పండగ నిర్వహించాలన్నారు. ఈ ధర్నాలో ఉపాధ్యక్షులు అంద్ర మాల్యాద్రి,ఎవి.నాగేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ విజయవాడ 7వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టువారి దివ్య సముఖమునకు

E.P. No.119/2022 in OS No : 141/2021

Between :

Yella Madhavi Latha, W/o. AHSV Prasad, Hindu, D.No. 20-6-30/1A, Sri Sai Nilayam, 1st line, Ramalingeswarapet, Vijayawada-3. - DHR

And

Bellapu Venkata Naga Sireesha, D/o. Late Subba Rao, Hindu, Prop : Siri Groups, R/o. H.No.235, Ro.No.5, Srinivasa Nagar, Bank Colony, Vijayawada-8 - JDR

ఈ ఇపిలో ఈ జెడిఆర్‌కు or 21 R35 డెలివరీ నోటీసులు అమలు జరుగుటకు వాయిదా **10-04-2023** అయినందున, సదరు జెడిఆర్ వాయిదా రోజు **ఉదయం 10గంటలకు** పై కోర్టువారి ఎదుట హాజరై ఆక్షేపణలు ఉన్నయెడల తెలియపర్చుకోవలెను. లేనిచో పరోక్షమందు విచారించబడును.

/పై కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం/

V. Sai Purna Chandra Rao, MBA, LLB
Advocate, #29-10-25, Vemurivari Street, Suryaraopet, Vijayawada-2
cell : 9985084864

విజయవాడ, తేది : 24-3-2023.

మహారాజశ్రీ కృష్ణాజిల్లా విజయవాడ 2వ వినియోగదారు కమిషన్‌లో

CC No.112/2015 in P.P.No.24/2018

Between :

Sri Srikanth Maddineni, S/o. Satya Narayana, R/o. Flat No.303, Swarna Enclave, Sri Rama Chandra Nagar, Near Ayush Hospital, Vijayawada. - DHR

And

M/s. Subhadarsi Chit Fund (P) Ltd rep by its Managing Director Peddi Sankar Rao and 3 others - JDRs

JDR No:2

Peddi Sankar Rao, S/o. Sri Ramulu, Plot No.65, Phase-11, Managing Director, M/s. Subhadarsi Chit Fund (P) LTD, Ashok Nagar, Vijayawada - 520007.

JDR No:3

Ammi Juri Venkata Satya Narayana, S/o. Venkateswara Rao, Director, M/s. Subhadarsi Chit Fund (P) LTD, R/o. Vigneswara Towers, Behind ZPH School, Patamata, Vijayawada - 520007.

పై నంబరు పిటిషన్ రెస్పాండెంట్స్/జెడిఆర్స్‌పై ది. 29-2-2016వ తేదీన సి.సి.నెం.112/2015లో పాస్ చేసిన ఆర్డర్స్ ప్రకారము నష్టపరిహారము సొమ్ము వసూలు చేసుకొనుటకు జెడిఆర్స్‌పై అరెస్ట్ పి.పి. దాఖలు చేసుకొనియున్నాము. సదరు పిటీషన్‌లో 2,3 జెడిఆర్స్‌కు యెట్టి ఆక్షేపణలు ఉన్నయెడల తెలుపుకొనే నిమిత్తము **ది. 06-04-2003వ తేదీ ఉదయం గం. 10.30నిIIలకు** మీరు స్వయముగా గాని లేక న్యాయవాదిగారి ద్వారాగాని హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

Pallem Chitti Babu,
P. Satyavani, Advocates,
Siddharth Nagar, Vijayawada.
cell : 9849279727

విజయవాడ, తేది : 21-3-2023.

గ్రామ పంచాయతీ కార్యాలయం, కొండపర్వ

టెండర్ నోటీసు

ఆర్‌ఓసి నెం.4/2023 తేదీ : 17.3.2023

ఎన్టీఆర్ జిల్లా, విస్సన్నపేట మండలం, కొండపర్వ గ్రామపంచాయతీ నందు 2023-24 ఆర్థిక సంవత్సరమునకు సంబంధించి ఈ దిగువ షెడ్యూల్‌లో చూపిన ప్రకారం కాంట్రాక్టు ఏజన్సీ పద్ధతిపై పనిచేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు **ది.28.3.2023వ తేదీ మంగళవారం ఉదయం 11.00గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు** గ్రామ పంచాయతీ కార్యాలయం నందు పంచాయతీ కార్యదర్శి వారిచే కానీ, లేదా వారి అనుమతి పొందిన వారిచే కాని సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదేరోజు 1.00గంటలకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో సీల్డు టెండర్లు తెరవబడును. టెండర్లలో పాల్గొనదలచినవారు నిర్ణయించిన ధరావత్తు చెల్లించి పాల్గొనవచ్చును. ప్రభుత్వం వారి షరతులకు లోబడి టెండర్లు దాఖలా చేయవలెను. టెండరు షెడ్యూల్ మరియు మిగిలిన వివరములు పంచాయతీ కార్యాలయము పనిచేయు వేళల్లో అడిగి తెలుసుకొనవచ్చును. టెండర్లు రద్దు పరచుటకు లేదా అనుమతించుటకు గ్రామ పంచాయతీకి అధికారం కలదు.

వ.నెం.	పనిపేరు	కావలసిన సంఖ్య	కాలపరిమితి	ధరావత్తు
1.	పారిశుధ్యం పనులు	01	01.04.2032 నుంచి 31.03.2024 వరకు (ఒక సంవత్సర కాలము)	రూ.500/-
2.	మంచినీరు సరఫరా పనులు	01		రూ.500/-
3.	వీధి దీపములు రిపేర్లు	01		రూ.500/-

కార్యదర్శి వారి నోట్ :
1. పైన తెలిపిన పనులు కాకుండా పంచాయతీకి సంబంధించిన పనులు చేయుటకు అంగీకారం తెలుపవలెను., 2. గ్రామ పంచాయతీ నగదు నిల్వలను బట్టి పైకం చెల్లించబడును. ఆలస్యమునకు ఎటువంటి ముదరా ఇవ్వబడదు., 3. గతంలో ఈ పంచాయతీకి పనిచేసినవారికి ప్రాధాన్యత ఇవ్వబడును., 4. టెండరు తిరస్కరించుటకు కానీ, ఆమోదించుటకు కానీ పంచాయతీకి అధికారం కలదు. 5. సంబంధిత అధికారుల నుంచి అనుమతి పొందిన తదుపరి పేమెంటు చేయబడును., 6.ఐటమ్ నెం.1 నుంచి 3 వరకు సింగిల్ టెండర్లు ఆమోదించబడవు., 7. బడ్జెట్‌కు లోబడి వ్యక్తులకు రేటు నిర్ణయించబడును.

గొట్టిపూళ్ల తిరుమల బాపయ్యారావు, సర్పంచ్, కొండపర్వ
ఎం.ఝాన్సీరాణి, కార్యదర్శి, కొండపర్వ

ప్రకటన

నా క్లైంట్స్ యన్‌టిఆర్ విజయవాడ, గాంధీనగర్ పూర్ణానందంపేట గండివారి వీధి డోర్ నెంబర్ 16-6.32 కాపురస్తులు **మోదదుగు వెంకట సుబ్బారావు** గారి భార్య **మోదదుగు వనజ, మోదదుగు కృష్ణమూర్తి గారి కుమారుడు మోదదుగు వెంకట సుబ్బారావు** గారి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియచేయునది ఏమనగా

నా క్లైంట్స్ ది.06.03.2023న **తాతా సాంబశివ రావు గారి భార్య తాతా అనురాధ మణి** గారి వద్ద తన తాలూకు షెడ్యూల్ స్థిరాస్తి అనగా యన్ టి ఆర్ జిల్లా విజయవాడ సబ్ రిజిస్ట్రార్ వారి ఇలాఖా నందు దస్తావేజు నెంబర్ **2093/1981గా** రిజిస్టర్ కాబడిన విజయవాడ విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలో చేరిన విజయవాడ పటమట రీ సర్వే నెంబరు **165/2, 164/2** దాఖలా చ.గ **402.1 లు చ మీ 336.20** స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలము కొనుగోలు చేయుటకు ది. **06.03.2023** న విక్రయ ఖరారు అగ్రిమెంట్ చేసుకొని యున్నారు. సదరు షెడ్యూల్ ఆస్తిని తాతా అనురాధ మణి ది **23.03.1981** వ తేదీన విజయవాడ పటమట లంక గ్రామములో స్థాపించబడిన మహాత్మ గాంధీజీ పుస్తకబండారము తరపున ట్రస్టీలు వల్లూరు బాపయ్య, వల్లూరు సుబ్బయ్య, కొమ్మా పూర్ణచంద్ర రావు గార్ల వలన క్రయము పొంది విజయవాడ సబ్ రిజిస్ట్రార్ వారి ఆఫీసులో 1వ పుస్తకం 1524 వాల్యూమ్ 439 టు 442 పుటలలో, దస్తావేజు నెంబరు 2093/1981 గా రిజిస్టర్ కాబడిన విక్రయ దస్తావేజుగా తాతా అనురాధ మణి గారికి సంక్రమించి వారి పేరుతో పన్నులు చెల్లించు కొనుచు సర్వ పూర్ణ స్వాధీన హక్కు భుక్తములలో నిర్వివాదముగ అనుభవించుచున్న ఆస్తికి **హద్దులు: తూర్పు:** ఆ 33.0 వెడల్పు గల రోడ్డు, **దక్షిణం:** వీఎంసి పార్కు **పడమర:** పోలవరపు సుబ్బారావు గారి ఆస్తి, **ఉత్తరం:** ఆ 33.0 వెడల్పు గల రోడ్డు.

షెడ్యూల్ : ఈ నాలుగు హద్దుల మధ్య చ.గ.402.1లు లేక 336.20 లు స్థిరాస్తి కాళీ నివేశన స్థలమును సదరు స్థలము నందు తాతా అనురాధ మణి గారికి గల యావత్తు ఈజెమెంట్ హక్కులతో సహా.

సదరు ఖాళీ నివేశన స్థలము మోదదుగు వెంకట సుబ్బారావు గారి భార్య మోదదుగు వనజ, మోదదుగు కృష్ణ మూర్తి గారి కుమారుడు **మోదదుగు వెంకట సుబ్బారావు** సుందరం హెూమ్ ఫైనాన్స్ విజయవాడ వారి వద్ద హామీగా ఉంచి రుణమును పొందుటకు నిర్ణయించుకొనియున్నారు కనుక పైన పేర్కొనబడిన స్థిరాస్తికి సంబంధించిన స్థిరాస్తి తాలూకు హక్కుదారులు ఎవరైనా ఉన్నా మరియు ఎవరికైనా సదరు ఆస్తిపై వారసత్వపు హక్కులు గాని, కోర్టు తగాయిదాలు కానీ కోర్టు డిక్రీలు గాని, విక్రయ అగ్రిమెంట్లు గాని, తనఖాలు, దఖలు, లీజులు, మనోవర్తి తగాయిదాలు కానీ మరి ఏ ఇతర తగాదాలు యుండి ఉన్నట్లు ఐయితే ఈ తేదీ నుండి ఒక వారము రోజులలోపు లిఖిత పూర్వకముగా మోదదుగు వెంకట సుబ్బారావు గారి భార్య మోదదుగు వనజ, మోదదుగు కృష్ణ మూర్తి గారి కుమారుడు మోదదుగు వెంకట సుబ్బారావు గారి డోర్ నెంబరు 16-6-32 గండి వారి వీధి, పూర్ణానందంపేట గాంధీనగరం, విజయవాడ వారికి లిఖితపూర్వకంగా అక్నాలెడ్జిమెంట్ తో సహా తెలియచేయవలెను తదుపరి వచ్చు క్లైయిమ్స్ మా క్లైంట్స్ పై బైండు చేయజాలవు.

L.V.V.N. Bhanu Priya, M.Com, B.L.
S.R.V.S.S.Lakshmi, M.A. M.L.,
Advocates,
G-3, IIIrd Floor, Classic Towers
Moghalrajpuram, VIJAYAWADA

సాఫ్ట్‌బాల్ ఛాంపియన్ ఆంధ్ర లయోలా

-రెండోస్థానంలో వికాస్ బిపిఇడి, మూడోస్థానంలో ఎజి అండ్ ఎస్‌జిఎస్ కాలేజీలు

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ : విజయవాడ రూరల్ మండలం నున్నలో వికాస్ వ్యాయామ విద్య కళాశాల (బిపిఇడి) ఆధ్వర్యంలో రెండు రోజులపాటు నిర్వహించిన కృష్ణా యూనివర్సిటీ అంతర్ కళాశాలల సాఫ్ట్‌బాల్ పురుషుల చాంపియన్‌షిప్‌ను విజయవాడలోని ఆంధ్రా లయోలా కళాశాల కైవసం చేసుకోగా, ఆతిధ్య వికాస్ బిపిఇడి కాలేజీ రెండోస్థానంలో, ఉయ్యూరుకు చెందిన ఎజి అండ్ ఎస్‌జి సిద్దార్ధ కాలేజీ మూడోస్థానంలో నిలిచాయి. లీగ్‌లో లయోలా కాలేజీ జట్టు మూడు మ్యాచ్‌లలో గెలుపొంది ప్రథమస్థానంలో నిలవగా, నున్న వికాస్ బిపిఇడి కాలేజీ రెండు మ్యాచ్‌లలో, ఎజి అండ్ ఎస్‌జి సిద్దార్ధ కాలేజీ ఒక్క మ్యాచ్‌లో గెలుపొంది రెండు మూడుస్థానాలలో నిలవగా, ఎస్ ఆర్ ఆర్ అండ్ సివిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నాలుగోస్థానంలో నిలిచింది.టోర్నమెంట్‌లో భాగంగా మొదటిస్థానం కోసం ఆంధ్రా లయోలా, నున్న వికాస్ బిపిఇడి కాలేజీ జట్ల హోరాహోరీగా మ్యాచ్ జరిగింది. మొదటి రెండు ఇన్నింగ్స్‌లలో లయోలా, వికాస్ కాలేజీ జట్లు 1-1 పరుగులతో సమ ఉజ్జీగా నిలవగా, మూడో ఇన్నింగ్స్ లయోలా జట్టు మరో పరుగును సాధించి చాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకుంది. దీంతో వికాస్ కాలేజీ జట్టు రెండోస్థానంలో నిలిచింది.అనంతరం జరిగిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో విజేతలకు వికాస్ విద్యాసంస్థల కార్యదర్శి, కరెస్పాండెంట్ నరెడ్ల సత్యనారాయణరెడ్డి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రెండు రోజులపాటు జరిగిన టోర్నమెంట్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను కృష్ణాయూనివర్సిటీ జట్టుకు ఎంపిక చేసినట్లు చెప్పారు. ఈ జట్టు వచ్చే నెల ఐదో తేదీ నుంచి తొమ్మిదో తేదీ వరకు చండీఘడ్‌లోని పంజాబ్ యూనివర్సిటీలో జరగనున్న అఖిల భారత అంతర్ విశ్వ విద్యాలయాల సాఫ్ట్‌బాల్ టోర్నమెంట్‌లో పాల్గొంటుందన్నారు. జాతీయస్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు మంచి భవిష్యత్ ఉంటుందన్నారు.వికాస్ బిపిఇడి కాలేజీ ప్రిన్సిపాల్, టోర్నమెంట్ కార్యనిర్వాహక చైర్మన్ డాక్టర్ జి రాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కృష్ణా యూనివర్సిటీ సెలెక్షన్ కమిటీ సభ్యులు డాక్టర్ మండవ కోటేశ్వరరావు, వి మణి ప్రసాద్, టోర్నమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి బి ఉదయ్ కుమార్, వ్యాయామ విద్య అధ్యాపకులు జి రఘునాథ్, డి రత్నబాబు, పి బాలాజీ, టి హనుమంతరావు, ఫిజికల్ డైరెక్టర్లు ఎం స్వామి, పి చంద్రబాబు, ఎన్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సాఫ్ట్ టెన్నిస్ అభివృద్ధికి పూర్తి సహకారం

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ : సాఫ్ట్ టెన్నిస్ క్రీడా అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నుండి పూర్తి సహకారం అందించడం జరుగుతుందని రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి ఆర్.కె.రోజా పేర్కొన్నారు. శుక్రవారం సచివాలయంలోని మంత్రి కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ సాఫ్ట్ టెన్నిస్ మహిళ జట్టు క్రీడాకారులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి రోజా మాట్లాడుతూ రాష్ట్రంలో క్రీడాభివృదే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. క్రీడాకారులకు కావాల్సిన అన్ని క్రీడా వసతులు కల్పిస్తామని పేర్కొన్నారు. ఒడిశాలో 19 నుండి 23 వరకు జరిగిన 19వ జాతీయస్థాయి సీనియర్ సాఫ్ట్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ లో కాంస్య పతకం సాధించి గోవాలో జరగనున్న నేషనల్ గేమ్స్ కు అర్హత సాధించడం శుభపరిణామం అన్నారు. జూలై నెలలో రాష్ట్రంలో నిర్వహించనున్న జాతీయస్థాయి జూనియర్ సాఫ్ట్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ కు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. సాఫ్ట్ టెన్నిస్ అభివృద్ధికి రాష్ట్రంలో అన్ని క్రీడా సౌకర్యాలు కల్పిస్తామన్నారు. జగనన్న ప్రభుత్వంలో స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని, ముమ్ముందు మరిన్ని పతకాలు సాధించి రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని క్రీడాకారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ చైర్మన్ దారం నవీన్ కుమార్, కడప జిల్లా కార్యదర్శి డి.మునయ్య, అనంతపురం జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి సి.శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

నోకియా సీ12 ప్రో విడుదల

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): నోకియా ఫోన్లకు నిలయమైన హెచ్‌ఎండీ గ్లోబల్, తమ నూతన నోకియా సీ12 ప్రో విడుదల చేస్తున్నట్లు వెల్లడించింది. నోకియా సీ12 ప్రో, సౌకర్యవంతమైన స్మార్ట్‌ఫోన్ అనుభవాలను అందించడంతో పాటుగా, మన్నిక, భద్రతను గతానికి కంటే మిన్నగా అందిస్తుందనే భరోసా అందిస్తుంది. నోకియా సీ12 ప్రో, ఆక్టా కోర్ ప్రాసెసర్, 2జీబీ వర్చ్యువల్ ర్యామ్, స్ట్రీమ్‌లైన్డ్ ఓఎస్, మెరుగైన ఇమేజింగ్‌ను రాత్రిపూట, ముందు, వెనుక కెమెరాల కోసం పోర్ట్రెయిట్ మోడ్స్‌తో మెరుగైన పనితీరు అందిస్తుంది. వీటితో పాటుగా దీనియొక్క ధృడమైన నిర్మాణం అత్యంత కఠినమైన పరీక్షలను సైతం తట్టుకోవడం వల్ల, నోకియా సీ12 ప్రోను పూర్తిగా విశ్వసించవచ్చని హెచ్‌ఎండీ గ్లోబల్ వైస్ ప్రెసిడెంట్ ఇండియా అండ్ మెనా సన్మీత్ సింగ్ కొచ్చార్ వెల్లడించారు.

టాటా మోటార్స్ బీఎస్6 ఫేజ్ 2 ఎమిషన్ నిబంధనలతో వాణిజ్య వాహనాల ధరల పెంపు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశంలో అతిపెద్ద వాణిజ్య వాహనాల తయారీ సంస్థ అయిన టాటా మోటార్స్ ఏప్రిల్ ఒకటి నుండి తన వాణిజ్య వాహనాలపై ఐదు శాతం వరకు ధరల పెరుగుదలను అమలు చేయనుంది. మరింత కఠినమైన బీఎస్6 ఫేజ్ 2 ఉద్గార నిబంధనలకు అనుగుణంగా కంపెనీ చేసిన ప్రయత్నాల ఫలితంగా ధరల పెంపు నిర్ణయం తీసుకోబడింది. టాటా మోటార్స్ తన మొత్తం వాహన పోర్ట్‌ఫోలియోను ఈ ప్రమాణాలకు అనుగుణంగా మార్చినందున, కస్టమర్‌లు, ఫ్లీట్ యజమానులు అధిక ప్రయోజనాలను అందించే, యాజమాన్యం యొక్క మొత్తం ఖర్చును అందించే క్లీనర్, గ్రీన్, సాంకేతికంగా ఉన్నతమైన ఆఫర్‌లను ఆశించవచ్చు. మొత్తం వాణిజ్య వాహనాల శ్రేణిలో ధరల పెరుగుదల వర్తించబడుతుంది, వ్యక్తిగత మోడల్, వేరియంట్‌ను బట్టి ధరల మొత్తం మారుతుంది.

పది బ్యాంకులపై అందుబాటులోకి వచ్చిన పేటీఎం యుపీఐ లైట్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశంలో దేశీయంగా అభివృద్ధి చెందిన పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ , వాస్తవ సమయంలో అత్యంత వేగంగా యుపీఐ చెల్లింపులను పేటీఎం యుపీఐ లైట్ ద్వారా ఒన్ ట్యాప్‌తో అందిస్తుంది. ఈ చెల్లింపులు ఎన్నడూ విఫలం కావు. ఆఖరకు గరిష్ట లావాదేవీల సమయంలో బ్యాంకులకు సక్సెస్ రేట్ సమస్యలు ఉన్నప్పటికీ పేటీఎం యుపీఐ లైట్‌తో విజయం వరిస్తుంది. ప్రస్తుతం పది బ్యాంకులు పేటీఎం యుపీఐ లైట్ కు మద్దతు అందిస్తున్నాయి. వీటిలో పేటీఎం పేమెంట్స్‌బ్యాంక్, కెనరా బ్యాంక్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఇండియన్ బ్యాంక్, కొటక్ మహీంద్రా బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యునియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా , ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ఉన్నాయి. పేటీఎం యుపీఐ లైట్ ద్వారా లావాదేవీల విజయశాతం మరింతగా వృద్ధి చెందింది. దీనిని బ్యాంకులపై భారం తగ్గించేందుకు డిజైన్ చేయడంతో పాటుగా చిన్న విలువ లావాదేవీల కోసం అనుకూలమైన వ్యవస్థగా నిలుస్తుంది. విజయవంతమైన చెల్లింపుల కోసం యుపీఐ లైట్ సాంకేతికతను ఇది వినియోగించడం వల్ల ఇది మూడు స్థాయిలో బ్యాంక్ గ్రేడ్ సెక్యూరిటీ అందిస్తుంది.

గ్రామీణ ప్రాంతాల్లో ఫీనో పేమెంట్స్ బ్యాంక్ అధిక వడ్డీని అందించే ఫిక్స్‌డ్ డిపాజిట్ సేవలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఈ ఆర్థిక సంవత్సరంలో ఆర్బీఐ ఆమోదం పొందిన తరువాత, ఫినో పేమెంట్స్ బ్యాంక్ ("ఫినో బ్యాంక్", "బ్యాంక్") తన భాగస్వామి బ్యాంకు సూర్యోదయ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ (ఎస్‌ఎస్ ఎఫ్ బి)ఫిక్స్డ్ డిపాజిట్ల రిఫరల్ సేవలను అందించడం ప్రారంభించింది. సంవత్సరాలుగా ఎఫ్ డి అనేది, పొదుపు ,పెట్టుబడి కోసం అత్యంత ప్రాధాన్య సాధనంగా ఉద్భవించింది. 95% కంటే ఎక్కువ భారతీయ కుటుంబాలు ఎఫ్ డి లలో నిధులను పొదుపు చేయడానికి ఇష్టపడతాయని సెబి సర్వే నివేదించింది. అయినప్పటికీ, గ్రామీణ ప్రాంతాల్లోఎఫ్ డి సేవల వ్యాప్తి తక్కువగా ఉంది, ఈ సందర్భంలో, ఫీనో బ్యాంక్ మరియు ఎస్‌ఎస్‌ఎఫ్ బి అసోసియేషన్ ప్రాముఖ్యతను సంతరించుకుంది.

వృద్ధులకు అన్నదానం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): వృద్ధులకు డాక్టర్ బ్రహ్మదేశం సోషల్ సర్వీస్ సొసైటీ, బీఆర్‌టీఎస్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. శుక్రవారం అజిత్‌సింగ్‌నగర్ వాంబేకాలనీలోని మతృదేవోభవ వృద్ధాశ్రమంలో అన్నదానం చేశారు. హైదరబాద్‌కు చెందిన డాక్టర్ వైభవ్ దంపతులు, ఆంధ్రా బ్యాంక్ రిటైర్డ్ బ్రాంచి ఆఫీసర్ రంగనాయకమ్మ వివాహ మహోత్సవం సందర్భంగా వృద్ధులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమం డాక్టర్ బ్రహ్మ దేశం సోషల్ సర్వీస్ సొసైటి మరియు బి ఆర్ టి యస్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు డాక్టర్ బ్రహ్మ దేశం వసంత కుమార్, కొండాయగుంట రాము, గుర్రం ఏడు కొండలు మంద రాము, కనకాల ప్రసాద్, విశ్వేశ్వరయ్య,పఠాన్ జాని, గోకర్ణేశ్వర రావు పాల్గొన్నారు.

క్షయ నివారణలో స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం

వ్యాధి గ్రస్తులకు పౌష్టికాహారం అందించేందుకు దాతలు ముందుకు రావాలి

నెలకు రూ.700 చొప్పున 6 నెల పౌష్టికాహారాన్ని అందించండి : జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : క్షయ వ్యాధి నివారణలో స్వచ్ఛంద సంస్థలు, దాతల భాగస్వామ్యం అవసరమని, వ్యాధి గ్రస్తులకు అవసరమైన పౌష్టికాహారాన్ని అందించేందుకు దాతలు ముందుకు వచ్చి క్షయ వ్యాధిని సమూలంగా రూపుమాపడంలో భాగస్వామ్యులు కావాలని జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు పిలుపునిచ్చారు. ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా పాత ప్రభుత్వ ఆసుపత్రి వద్ద జిల్లా క్షయ వ్యాది నివారణ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారాన్ని కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా క్షయ వ్యాధి నివారణ సంస్థ ఆధ్వర్యంలో క్షయ వ్యాధి గ్రస్తులను గుర్తించి వారికి అవసరమైన చికిత్సను అందించడంతో పాటు ఉచితంగా మందులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో సుమారు 3వేల మందికిపైగా క్షయ వ్యాధి గ్రస్తులను గుర్తించడం జరిగిందని, రోగులకు మందులను ఉచితంగా పంపిణీ చేస్తున్నామన్నారు. క్షయ వ్యాధిని నివారించేందుకు రోగులకు సరైన పౌష్టికాహారం అవసరమన్నారు. ఇండియాన్ రెడ్‌క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో ప్రతి నెల 500 మందికి సుమారు రూ.700 విలువ గల పౌష్టికాహారం అందించి రోగులను ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. క్షయ వ్యాధికి గురైన పేదలు పౌష్టికాహారం లోపంతో వ్యాధి నుండి కోలుకోలేక పోతున్నారన్నారు. దాతలు ముందుకు వచ్చి 6నెలల పౌష్టికాహారాన్ని అందిస్తే ప్రభుత్వం అందించే మందుల ద్వారా వ్యాధిని నివారించగలుగుతామన్నారు. క్షయ వ్యాధి గ్రస్తులకు పౌష్టికాహారం అందించేందుకు ముందుకు వచ్చే దాతలు పేర్లను వెంటనే నమోదు చేసుకుని క్షయ వ్యాధి నివారణలో భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. అనంతరం క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, డిప్యూటీ మేయర్ అవుతు శైలజారెడ్డి, ఇండియన్‌రెడ్‌క్రాస్ సోసైటీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ జీ.సమరం, జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ జే.ఉషారాణి, డీఎంహెచ్‌వో డాక్టర్ ఎం.సుహాసిని, డిప్యూటి డీఎంహెచ్‌వో డాక్టర్ నళినిదేవి, డీఐవో డాక్టర్ అమృత, డీఎంవో డాక్టర్ మోతిబాబు పాల్గొన్నారు.

క్షయ నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించాలి

క్షయ వ్యాధి నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించే రోగులను గుర్తించి చికిత్సతో పాటు పౌష్టికాహారాన్ని అందించడం ద్వారా 2025 నాటికి క్షయ రహిత జిల్లాగా తీర్చిదిద్దాడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ ఎస్.టిల్లీరావు అన్నారు. ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా పాత ప్రభుత్వ ఆసుపత్రి వద్ద జిల్లా క్షయ వ్యాధి నివారణ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన అవగాహన ర్యాలీని కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్షయ వ్యాధి నివారణ పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని, నేటి నుండి 21 రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా క్షయ వ్యాధి నివారణపై అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వైద్య అధికారులు, సిబ్బంది ప్రతి గ్రామంలోను ప్రర్యటించి క్షయ వ్యాధి గ్రస్తులను గుర్తించి వారికి మెరుగైన చికిత్సను అందించాలన్నారు. రక్త పోటు, మధుమేహం వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాదపడేవారు, హెచ్‌ఐవీ వ్యాధి గ్రస్తులపై ప్రత్యేక దృష్టి పెట్టి టీబీ లక్షణాలున్నవారికి పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో నిర్వహించే వైద్య పరీక్షల్లో క్షయ వ్యాధి గ్రస్తులను గుర్తిస్తే సంబంధిత రోగుల సమాచారాన్ని తప్పనిసరిగా జిల్లా క్షయ నివారణ అధికారి దృష్టికి తీసుకురావాలన్నారు. సమాచారం అందించడంలో ఏ మాత్రం నిర్లక్ష్యం వహించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. క్షయ సమూలంగా నివారించేందుకు స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం అవసరమని, జిల్లాలో సుమారు 3 వేల మందికిపైగా క్షయ వ్యాధి గ్రస్తులను గుర్తించడం జరిగిందన్నారు. రోగులకు ప్రభుత్వ పరంగా చికిత్సను నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా అందజేయడంతో పాటు ప్రతి నెల రూ.500 ఆర్థిక సహాయం కింద అందిస్తున్నామన్నారు. టెస్ట్ ట్రేస్ ట్రీట్(పరీక్షించి, కనుగోను, చికిత్స అందించు) సూత్రాన్ని అనుసరించి క్షయ వ్యాధి నివారణకు వైద్యాధికారులు సిబ్బంది కృషి చేయాలని కోరారు. ఈ ర్యాలీలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, నగర డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి, ఇండియన్‌రెడ్‌క్రాస్ సోసైటీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ జీ.సమరం, జిల్లా క్షయ నివారణాధికారి డాక్టర్ జే.ఉషారాణి, డీఎంహెచ్‌వో డాక్టర్ ఎం.సుహాసిని, ఆర్‌ఎంవో నాగేశ్వరరావు, డీఐవో డాక్టర్ అమృత, డీఎంవో డాక్టర్ మోతిబాబు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కోట్లాది మంది ప్రజల హృదయాల నుండి రాహుల్ గాంధీని తొలగించలేరు: బొర్రా కిరణ్

విశాలాంధ్ర-ఇబ్రహీంపట్నం : ఆదానిపై ప్రశ్నించినందుకే రాహుల్ పై వేటు వేశారని, రాహుల్ ను పార్లమెంట్ నుంచి తొలగించగలరు కానీ కోట్లాది మంది ప్రజల హృదయాలనుంచి రాహుల్‌ను తొలగించలేరని ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొర్రా కిరణ్ అన్నారు. కొండపల్లి లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి శుక్రవారం బొర్రా కిరణ్ మాట్లాడుతూ,నిజాలు నిర్భయంగా మాట్లాడే రాహుల్ గాంధీ గొంతు నొక్కేందుకు బీజేపీ ప్రభుత్వం, ప్రధాని మోడీ ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. దేశంలో దొంగలు, దోపిడిదారులు మరియు ఆర్థిక నేరగాళ్లు స్వేచ్ఛగా తిరుగుతున్నారని, వారిని శిక్షించకుండా రాహుల్‌ను శిక్షిస్తారా అని ప్రశ్నించారు. నియంతృత్వానికి ఇది ఆరంభ శూచిక అని అన్నారు.భారత్ జోడో యాత్ర లో ప్రజలకు చేరువ అవుతున్న రాహుల్ , ప్రజల నుండి విశేష స్పందన చూసిన మోడీ ప్రభుత్వం 2024 ఎన్నికల లో రాహుల్ గాంధీ ప్రధాని అవ్వడం ఖాయం అని తెలుసుకున్న మోడీ ,అమిత్ షా లు వారి కుటిలమైన ఆలోచనలతో అక్రమ కేసులు పెట్టి ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారని అన్నారు. దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసిన కుటుంబం నుండి వచ్చిన రాహుల్ గాంధీ కి రెండు సంవత్సరాలు జైలు శిక్ష విధించడం మరియు అనర్హత వేటు వేయటం దుర్మార్గం అని అన్నారు .ఎన్నికలు సమీపిస్తున్నందున తప్పుడు కేసులు పెట్టి రాహుల్ గాంధీ ని అపఖ్యాతి పాలు చేయాలనుకోవడం బిజెపి దిగజారుడుతనానికి నిదర్శనం అని అన్నారు.బ్రిటిష్ వారిని ప్రాలద్రోలిన కాంగ్రెస్ ను ఇలాంటి బెదిరింపు చర్యలు ఏమి చేయలేవని, ఇలాంటి చర్యలకు భవిష్యత్తులో బిజెపి తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందని బొర్రా కిరణ్ హెచ్చరించారు. ఈ సమావేశం లో పీసీసీ కార్యదర్శి పోతురాజు ఏసుదాస్,డీసీసీ ప్రధాన కార్యదర్శి అక్కల ప్రసాద్,మాజీ పంచాయతీ మెంబెర్ లు చెరుకు ఆనందరావు,రాగాల రాము మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేయాలి

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : జిల్లాలో పరిశ్రమల స్థాపనను ప్రోత్సహించేలా త్వరగా అనుమతులు మంజూరు చేసి పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అధికారులను ఆదేశించారు. జిల్లా పరిశ్రమలు అండ్ ఎక్స్‌పోర్ట్ ప్రయోషన్ కమిటీ(డీఐఈపీసీ) సమావేశం కమిటీ చైర్మన్ అయిన కలెక్టర్ అధ్యక్షతన స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమల స్థాపనతో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు లభించడంతో పాటు ఆర్థిక ప్రగతి మెరుగుపడుతుందన్నారు. పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చే పారిశ్రామికవేత్తల ప్రోత్సాహంలో భాగంగా ఆన్‌లైన్ సింగిల్ డెస్క్ పోర్టల్‌లో 21 రోజుల్లోగా సంబంధిత శాఖలు అనుమతులను మంజూరు చేసి తద్వారా యువ పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ పారిశ్రామిక వేత్తలకు పరిశ్రమలు స్థాపించడం ద్వారా ప్రభుత్వం అందించే ప్రోత్సహకాలు, రాయితీలపై అవగాహన పెంచి ప్రోత్సహించాలన్నారు. పెట్రోలియం, నైట్రేట్ ఉత్పత్తులకు సంబంధించి లైసెన్స్‌లు, ఎన్‌వోసీలను కొత్తగా ఏర్పాటు చేసిన లైసెన్సింగ్ సిస్టమ్ ఫర్ డిస్ట్రిక్ట్ ఆథారిటీస్ పోర్టల్ ద్వారా అప్‌లోడ్ చేయాలన్నారు. ఎస్సీ,ఎస్టీ, మహిళ ఔత్సహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించే స్టాండప్ ఇండియా పథకంలో యూనిట్ల ఏర్పాటు లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. వైఎస్‌ఆర్ జగనన్న బడుగు వికాస పథకంలో ఎస్సీ, ఎస్టీ పారిశ్రామిక వేత్తలకు 64 యూనిట్లకు పెట్టుబడి రాయితీగా రూ.11,61,29,894తో పాటు ఇండస్ట్రీయల్ డెవలప్‌మెంట్ పాలసీ 2010-15, 2015-20 ఆర్థిక సంవత్సరాల్లో పావలా వడ్డీ రీయంబర్స్‌మెంట్‌గా, 2 యూనిట్లకు రూ.1,41,157 సేల్స్ టాక్స్ రియంబర్స్‌మెంట్‌గా, 2 యూనిట్లకు రూ.29,6,745 మొత్తంగా రూ.11,91,77,796 సమావేశంలో మంజూరు చేశారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖాధికారి వై.వీరశేఖర్, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ టీ.ప్రసాదరావు, డిప్యూటీ కమర్షియల్ టాక్స్ ఆఫీసర్లు టీ.నాగప్రసాద్, కే.విజయలక్ష్మి, డీఎఫ్‌వో శ్రీనివాస్‌రెడ్డి, ఎఎఫ్‌వో మహేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

విజయవాడ-ఖమ్మం రోడ్డు విస్తరణలో రైతులకు పరిహారం

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : విజయవాడ-ఖమ్మం గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి విస్తరణకు అవసరమైన భూ సేకరణలో రైతులకు నష్టం లేకుండా పరిహారం చెల్లించడం జరుగుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ నుపూర్ అజయ్ తెలిపారు. విజయవాడ-ఖమ్మం గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి విస్తరణకు అవసరమైన భూ సేకరణకు శుక్రవారం విజయవాడ రూరల్ పైదూరుపాడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో జేసీ రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి రైతుల నుండి అంగీకార పత్రాలను స్వీకరించారు. అనంతరం ఆయె మాట్లాడుతూ జాతీయ రహదారి విస్తరణలో సేకరించిన భూముల్లో రైతులకు ఎటువంటి నష్టం జరగకుండా నిబంధనల మేరకు పరిహారం చెల్లించడం జరుగుతుందన్నారు. ఏ ఒక్క రైతుకు నష్టం కలగకుండా పరిహారం చెల్లించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ సమావేశంలో భూ సేకరణ విభాగ సూపరింటెండెంట్ సీహెచ్.దుర్గాప్రసాద్, విజయవాడ రూరల్ తహశీల్దార్ పీ.జాహ్నవి, డిప్యూటి తహశీల్దార్ ఏ.రాజేష్ పాల్గొన్నారు.

దళిత క్రైస్తవులను ఎస్సీ జాబితాలో చేర్చడం హర్షం

విశాలాంధ్ర-తిరువూరు: దళిత క్రైస్తవులను ఎస్సీ జాబితాలో చేర్చుతున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం అసెంబ్లీ సమావేశాల్లో బిల్లు ప్రవేశపెట్టడం పట్ల తిరువూరు నియోజకవర్గ యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ వ్యవస్థాపక అధ్యక్షులు రెవరెండ్ డాక్టర్ ఫిలిప్ మాదాసు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం తిరువూరు మధిర రోడ్డులోని సంఘ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి పలు క్రైస్తవ సంఘాల పాస్టర్లు కృతజ్ఞతలు తెలిపారు. దళిత క్రిష్టియన్లను షెడ్యూల్ కులాల జాబితాలో చేర్చడం వల్ల క్రైస్తవుల పిల్లలకు విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని ఫిలిప్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం లోని పలు క్రైస్తవ సంఘాల పాస్టర్లు పాల్గొన్నారు.

విద్యార్థులు సేవాభావం అలవర్చుకోవాలి

విశాలాంధ్ర-తిరువూరు: విద్యతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో కూడా విద్యార్థులు చురుకుగా పాల్గొనాలని ఏపీ సోషల్ వెల్ఫేర్ బోర్డు డైరెక్టర్ బండి సుజాత అన్నారు. మండలంలోని రోలుపడి లో స్థానిక శ్రీ వాహినీ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రత్యేక సేవా శిబిరాన్ని ఆమె శుక్రవారం ప్రారంభించారు. విద్యార్థులు సమ్మర్ స్పెషల్ క్యాంప్ ల ద్వారా గ్రామాభివృద్ధికి తోడ్పడాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ ముండ్లపాటి కాంతమ్మ, ముష్టికుంట్ల పీఏసీఎస్ చైర్మన్ బండి రవి కుమార్, వైఎస్సార్సీపీ నాయకులు ముండ్లపాటి వేంకట రత్నం, పంచాయతీ సెక్రటరీ ధనలక్ష్మి, సచివాలయం సెక్రటరీ సాంబశివరావు, ఎంపీపీ స్కూల్ హెచ్ ఎం హుస్సేన్, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్, స్టూడెంట్స్ పాల్గొన్నారు.

మొవ్వ మండలంలో గ్రామదర్శిని

విశాలాంధ్ర -కూచిపూడి : మువ్వ మండలంలోని యద్దనపూడి, అయ్యంకి, పద్దారాయుడుతోట గ్రామాలలో శుక్రవారం గ్రామదర్శిని కార్యక్రమాన్ని జిల్లాస్థాయి అధికారులు నిర్వహించారు. ఆయా అధికారులు తమకు కేటాయించిన గ్రామాలలోని పంచాయతీ కార్యాలయం, ఎలిమెంటరీ పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలు, చెత్త నుండి సంపద తీసే కేంద్రాలను పరిశీలించారు. అదే సమయంలో గ్రామాలలో పర్యటించి సమస్యలను సేకరించారు. యద్దనపూడి గ్రామంలో అధికార పార్టీ నేతల నుంచి రహదారి సమస్య, విద్యుత్ వైర్ల సమస్య, గృహ నిర్మాణ సమస్య , డ్రైనేజీ సమస్యతదితర అంశాలపై వచ్చిన సమస్యలను పరిశీలించిన జిల్లా అధికారి వారి పరిష్కారానికి తమ వంతు చర్యలు చేపట్టి కృషి సల్పగలమని తెలిపారు. యద్దనపూడిలోజిల్లా ఫారెస్ట్ అధికారి(మచిలీపట్నం) కే రాజశేఖర రావు, పెదపూడి పంచాయతీ కార్యదర్శి ఏ డి వి ఎల్ ప్రసాద్, హౌసింగ్ ఏఈ వి. భాస్కరరావు,పెదపూడి సచివాలయ గ్రేడ్ 5 కార్యదర్శి లోయ నాగ వెంకటకళావతి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ వి ఆల్ఫ్రెడ్, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ ఎస్ ఎస్ ఆర్ ఆంజనేయులు, డిజిటల్ అసిస్టెంట్ మిరియాల అర్జున్ రావు, ఏఎన్‌ఎం .ఏ. రత్నకుమారి, వీఆర్వో జె. కోటేశ్వరరావు, మహిళా పోలీస్ జె. వకుళ్ళమ్మ, వి ఏ ఏ ఎం శ్రావణి, తదితరులతో పాటు వాలంటీర్లు ఆశా వర్కర్స్,గ్రామస్తులు పాల్గొన్నారు, అయ్యంకి గ్రామాల్లో డి ఎల్ డి ఓ (బందరు) జి .పద్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఏ డి వి ఎల్ ప్రసాద్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు. పద్దరాయుడుతోటలో ముడా కార్యదర్శి ఏ సరళావతి నిర్వహించిన ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఎం ఎన్.ఎస్. మూర్తి, కాజ-2 సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

దళితులకు రక్షణ కల్పించాలి

విశాలాంధ్ర -కూచిపూడి : దళితులపై ఇటీవలజరుగుతున్న దాడులను ఖండిస్తూ దళిత వర్గాలకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని కోరుతూ మొవ్వ మండల అంబేద్కర్ యూత్ శుక్రవారం తాసిల్దార్ సిహెచ్ వీరాంజనేయ ప్రసాద్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు జార్జిముల్లర్, కొప్పుల రాజేంద్ర, కైలా రామారావు, కూరపాటి బాలకృష్ణ, చిగురుపల్లి కొండలు, సుబ్రహ్మణ్యం, మాతంగి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

పదవ తరగతి విద్యార్థులకు హాల్ టికెట్లు పంపిణీ.

విశాలాంధ్ర -కూచిపూడి : ఏప్రిల్ మూడో తారీకు నుంచి నిర్వహించే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో పాల్గొనే విద్యార్థులకు శుక్రవారం హాల్ టికెట్లు పంపిణీ చేశారు. మండలంలోని 8 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ఒక ఎయిడెడ్ పాఠశాలలో 444 మంది ఈ పరీక్షలు రాయనున్నట్లు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. దీనిలో భాగంగానే మొవ్వ శ్రీ మండవకనకయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 171 మంది విద్యార్థిని విద్యార్థులకు హెచ్‌ఎం ఎన్ వెంకట శ్రీధర్ హాల్ టికెట్లు అందజేశారు. కూచిపూడి శ్రీ సిద్దేంద్ర జిల్లా పరిషత్ హై స్కూల్లో 35 మంది, భట్లపెనుమర్రులో45, పెదసనగల్లులో 32, నిడుమోలు లో 51, కాజలో51, కోసూరులో 25, చినముత్తేవిలో 22, పెదముత్తేవిలో12 మంది వారికి కేటాయించిన కేంద్రాలలో పరీక్షలు రాయనున్నారు.